ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలకులు సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో పోలింగ్ సిబ్బంది ప్రక్రియను పూర్తి చేశారు. పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తూ నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమానికి నల్గొండ జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు, నల్గొండ ఆర్డిఓ, ఏఆర్ఓ రవికుమార్, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, సూర్యనారాయణ, వేణుమాధవ్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు ,తదితరులు హాజరయ్యారు.

నవతెలంగాణ
నల్లగొండ
1
ఆదివారం | మే12 , 2024 | www.navatelangana.com

చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేసిన ఫలితంగా కాంగ్రెస్ పార్టీనీ గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో దోటీ వెంకటేష్ యాదవ్,పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్,డాక్టర్ కోడి శ్రీనివాసులు, బూతురాజు దశరథ,భూతరాజు వేణు,ఇరిగివెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోడీ గెలిస్తే దేశానికి ప్రమాదం

- దేశరక్షణకు లౌకిక పార్టీలను గెలిపించాలి
- సీపీఐ(ఎం),కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇప్పటికే దేశాన్ని అప్పుల పాలు చేసి దేశ ప్రజల జీవితాలను అయోమయం చేసిన మోడీ మరోసారి గెలిస్తే దేశానికి ప్రమాదమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి,ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు అయిన శనివారం సీపీఐ(ఎం),కాంగ్రెస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ఆర్టీసీ బస్టాండ్,రాజీవ్ మీదుగా ఈదులగూడెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు వేలాదిమంది కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించడంతో పట్టణమంతా సీపీఐ(ఎం), కాంగ్రెస్ జెండాలతో రెపరెపలాడాయి స్థానిక ఈదులగూడెం చౌరస్తా వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డితో కలిసి వారు మాట్లాడారు. దేశ సంపదను ప్రజలకు చెందకుండా కొద్దిమంది కార్పొరేట్ వ్యక్తులకే



అప్పజెప్పి మతం, దేశం సెంటిమెంట్‌తో దేశ ప్రజలను మోసగిస్తూ మోడీ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య మతవిద్వేషాలు సృష్టించి దేశ సంపదను కొందరికి అప్పజెప్పి ప్రజలపై మోయలేని బారాల మోపుతున్నారని విమర్శించారు ఇప్పటికే అనేక ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించి ప్రజలు జీవించలేని పరిస్థితిలోకి తీసుకొచ్చారని విమర్శించారు.ఇప్పుడు దేశమంతా మోడీ వ్యతిరేకంగా ప్రజలు ఓటు వేసేందుకు సిద్ధమైతే మళ్లీ మతం, సెంటిమెంట్ తెరపై తీసుకొచ్చి రాజకీయంగా లబ్దిపొందాలని చూస్తున్నాడని విమర్శించారు. మోడీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.మోడీని ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగం సక్రమంగా అమలు కావాలన్నా, దేశంలో ప్రజాస్వామ్యం బతకాలన్న మోడీ ఓడిపోవాల్సిందేనని చెప్పారు. దేశం మొత్తం లౌకికపార్టీల గెలుపు కోసం ఎదురుచూస్తున్నారని ప్రజలందరూ ఐక్యంగా ఉండి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు. అవినీతి అక్రమాలలో కూరుకుపోయిన బీఆర్ఎస్ ఎన్నికల్లో కనుమరుగే పరిస్థితి ఉందన్నారు. ప్రజాధనాన్ని దోచుకున్న గులాబీ పార్టీ నేతలను ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసమే లౌకిక పార్టీలు ఏకమై పోరాడుతున్నాయని చెప్పారు. రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్, రాష్ట్ర నాయకులు స్కైలాబ్‌నాయక్, సీపీఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు పొదిల శ్రీనివాస్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, అర్జున్, చిలుకూరి బాలు పాల్గొన్నారు.

ఎర్రజెండా పాలన కోసం..
ప్రజలు ఎదురు చూస్తున్నారు

- కల్వకుంటలో సీపీఐ(ఎం)లో భారీగా చేరికలు
- జహంగీర్‌ను గెలిపించుకునేందుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వెయ్యండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చేందుకు బూజో పార్టీలు ప్రజలకు డబ్బు , మద్యంతో ప్రలోభ పెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పి ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుగా ప్రజా సమస్యలపై పోరాడే ఎర్రజెండా పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో పుల్కరం హనుమంతు, పులకరం సైదులు, జోగు ముత్యాలు, మట్టిపెల్లి వెంకటయ్య, ఎండి సోహదిన్‌ను సీపీఐ(ఎం)లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం)భువనగిరి పార్లమెంటు అభ్యర్థి జహంగీర్ ప్రచారం కు భువనగిరి పార్లమెంట్ ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధమయ్యారని ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడే ఎర్రజెండ చరిత్రను పునరావృతం చేయడానికి కార్మికులు కర్షకులు నడుం బిగించి భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో ఎర్రజెండా కు పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా కార్యకర్తలు గ్రామ గ్రామాన ఎర్రజెండా చేసిన పోరాటాలను ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రచారం నిర్వహించిన కార్యకర్తలకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తెలంగాణ రైతంగ సాహిత పోరాటంలో కమ్యూనిస్టులు వీరవచిత పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతోమంది కమ్యూనిస్టులు ప్రాణాలను అర్పించారని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నవభారత నిర్మాత జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక ఓట్లు సాధించి, గెలిచిన వ్యక్తి రావి నారాయణరెడ్డి అని అన్నారు. అలాంటి ఘనమైన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కమ్యూనిస్టుల పాత్ర ఏందో ప్రజలందరికీ తెలుసు అని అన్నారు . నిత్యం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ ఒక ఎర్రజెండానే అని అన్నారు. భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించేందుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి వరుకుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ రాష్ట్రం మాజీ కార్యదర్శి అయితగోని విజయ్, డివైఎఫ్ఐ మండల ఇన్చార్జ్ కట్టా లింగస్వామి, గ్రామ సహాయ కార్యదర్శి అయితగోని యాదయ్య మండల నాయకులు నారగోని నరసింహ, మాజీ సర్పంచ్ సింగపంగా గౌరయ్య , బొందు అంజయ్య, బొందు సుందరయ్య, కట్ట అంజనేయులు, పగిళ్ల మధు, కట్ట మారయ్య ,తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న జహంగీర్‌ను గెలిపించండి



నకిరేకల్

నవతెలంగాణ-నకిరేకల్

కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న సిపిఎం ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మికులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం పన్నాల గూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల హక్కులపై దాడి పెరిగిందన్నారు. 44 కేంద్ర కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడులను తీసుకొచ్చిందన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందన్నారు. సామాన్య ప్రజలపై అనేక భారాలు మోపిందన్నారు. కార్మిక వర్గం మధ్య మత చిచ్చు రేపి యాజమాన్యాలకు ప్రయోజనం కలిగించే విధానాలను అవలంబిస్తుందన్నారు. నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడే జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, నాయకులు చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, ఆకుల భాస్కర్, పన్నాల శశికళ, లోడ్డు రాములు, లక్ష్మి, గురుజ స్వరూప, జమదగ్ని పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి



చిట్యాల

ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని వెలిమినేడు గ్రామంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని ఆ పార్టీసీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డితో కలిసి రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాపర్తి అరుణ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాలువ కోసం సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ పోరాటాలకు ఎండి జహంగీర్ నాయకత్వం వహించారన్నారు. మూసి కాల్వను ప్రక్షలన చేసి గోదావరి జలాలు అందించాలని పాదయాత్ర నిర్వహించారన్నారు. ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్వహించి దెబ్బలు తిని కేసులు అనుభవించి ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ఎండి జహంగీర్ ని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బైక్ ర్యాలీలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల కమిటీ సభ్యులు నెలికంటి నరసింహ, గ్రామ కార్యదర్శి పంది నరేష్, నాయకులు ఆరూరి శంబయ్య, దేశబోయిన లింగస్వామి, దేశబోయిన నరసింహ ,ఆరూరి నరసింహ, ఏరుకొండ బసవయ్య, నాతి కిరణ్, గడ్డం నర్సిరెడ్డి ,మామిడి రాములు ,బొడ్డుపల్లి శ్రీను, బొంగు స్వామి, గోలి సాయి కిరణ్, అంతటి సురేష్, కురాకుల బాలు, అంతటి ఆది ప్రకాష్, బొంతల నర్సిరెడ్డి ,కందాటి యాదిరెడ్డి ,ఇంజమూరి సంజీవ, గడ్డం తరుణ్ ,ఆరూరి కిరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఊసరవెల్లిలా రంగులు మార్చే రాజకీయ పార్టీల నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడవ, ఆరవ వార్డుల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోసం శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ,పేద మధ్యతరగతి ప్రజల మీద భారాలు మోపే వారికి కాకుండా, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసేసీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక ఓట్లతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ ,అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, జిట్ట స్వామి, వివిధ ప్రజాసంఘాల నాయకులు బొడ్డు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి ,కూలీలకు మేలు జరగాలంటే భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిని జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీ నారాయణ కోరారు..శనివారం కట్టంగూరు మండల కేంద్రంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి కార్మికులను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ ప్రజా ఉద్యమాల నాయకుడు అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం)పక్షాన 30 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని, అలాంటి వ్యక్తిని పార్ల మెంటు కు పంపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, అనేక



కట్టంగూర్

ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రయివేటు పరం చేస్తూ పేద, మధ్య తరగతి ప్రజల పై అనేక భారాలు, పన్నుల రూపంలో మోపుతూ, మరొకవైపు బడా కార్పోరేట్ కంపెనీల కు లక్షల కోట్ల మాఫీలు చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్ ,దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మండల కమిటీ సభ్యులు జాల రమేష్ కట్ట బక్కయ్య, చెరుకు లింగయ్య, యన్నామల్ల ప్రవీణ్, సిద్ధు, సరితా, గుండగొని హరీష్ ఉన్నారు.

కేతపల్లి : మోడీ అధికారంలోకొస్తే ఉపాధి హామీ చట్టం రద్దును చేపడుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు.శనివారం కేతపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి కేంద్ర బడ్జెట్లో నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగారిచే పద్ధతుల్లో వ్య వరిస్తూ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు చేర్పులు ఉపాధి హామీలో తీసుకురావడం జరిగిందన్నారు. కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు పనిచేసిన వాటికి పెద్ద



కేతెపల్లి

ఎత్తున బకాయిలు పేరుకు పోయాయని, ధరలు పెంచి పేదలపైన వారాలు మోపుతున్న మోడీ బిజెపిని కచ్చితంగా ఓడించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ,బొప్పన పద్మయ ,తూముల మణెమ్మ ,జాల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బైక్ షోరూంలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పట్టణంలోని శ్రీ ఎల్ వి మోటార్స్ టీవీఎస్ బైక్ షోరూంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగనప్పటికీ,భారీగా ఆస్తి నష్టం జరిగినట్లుగా తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు, షోరూమ్ ఉద్యోగులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన సమాచారం ప్రకారం.. శ్రీ ఎల్ వి మోటార్స్ టీవీఎస్ బైక్ షోరూం లో ఉదయం పదిన్నర గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగింది.వాహనాల స్పేర్ పార్ట్స్ ఉంచే ప్రాంతంలో తొలుత షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగినట్లు వాహన షోరూం వర్గాలు తెలిపాయి. ఆ సమయంలో అక్కడే విధుల్లో ఉన్న ఒక మహిళా ఉద్యోగి ప్రమాదం కారణంగా తలెత్తిన మంటలు, పొగలో చిక్కుకుపోవడంతో మిగిలిన సిబ్బంది అప్రమత్తమై అక్కడే ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరాలతో ఆమెను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ షో రూమ్ లో ప్లాస్టిక్ వస్తువులు, స్పేర్ పార్ట్స్, ప్యాక్ చేసే కార్టన్లు, ఆయిల్ డబ్బాలు, ఇతర వాహనాలకు సంబంధించిన పరికరాలు ఉండడంతో మంటలు వేగంగా వ్యాప్తి చెందాయి. అదే సమయంలో షోరూం సిబ్బంది ముందు భాగంలో ఉన్న పలు వాహనాలను హుటాహుటిన సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో కొన్ని వాహనాలకు స్వల్ప నష్టం వాటిల్లగా.. మిగిలిన వాహనాలన్నీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. మంటలు భారీగా చెలరేగడంతో ఫైర్ సిబ్బంది ఎంతగా శ్రమించినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడంతో, వారు నకిరేకల్ నుండి మరో అగ్నిమాపక వాహనాన్ని రప్పించి ఏకకాలంలో రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. ఆయిల్ డబ్బాలు ఎక్కువగా ఉండటం, వాటికి మంటలు అంటుకోవడంతో విపరీతమైన పొగ,మంటల వేడిమికి మంటలను అదుపు చేయడం అగ్నిమాపక శాఖ సిబ్బందికి కష్టతరంగా మారింది. ఉదయం 11 గంటల సమయంలో ప్రారంభమైన రెస్క్యూ ఆపరేషన్ మూడు గంటల అనంతరం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో మంటలు అదుపులోకి రావడంతో రెస్క్యూ ఆపరేషన్




పూర్తయింది. ఈ ఘటనలో కొన్ని కంప్యూటర్లు, వాహనాల పత్రాలు, వాహనాల స్పేర్ పార్ట్స్ పూర్తిగా కాలి బూడిదయ్యాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సందేశ్ కుమార్, సహాయ అగ్నిమాపక శాఖ అధికారి షణ్ముఖరావు తో పాటు నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి, నల్గొండ టూ టౌన్ సిఐ డానియల్ కుమార్, ఎస్ఐ నాగరాజుల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ ను పర్యవేక్షించారు. జరిగిన సంఘటన గురించి షో రూమ్ ఉద్యోగులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా డిఎస్పి శివరాంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారం తెలియగానే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించామని, దీనిపై అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపి ప్రమాదం ఎలా జరిగిందో నిర్ధారిస్తామని తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ, ఆస్తి నష్టం జరిగినట్లుగా కనిపిస్తోందని, షోరూం యాజమాన్యం పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు చేస్తామని తెలిపారు.సమగ్ర దర్యాప్తు అనంతరం ఆస్తి నష్టం ఎంత జరిగిందనేది తెలుస్తుందని చెప్పారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో నకిరేకల్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ భీముడు, నల్గొండ ఫైర్ స్టేషన్ లీడింగ్ ఫైర్ ఆఫీసర్ రామ నరసయ్య, నకిరేకల్ లీడింగ్ ఫైర్ ఆఫీసర్ బిక్కు, అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫయాజ్ ఖాన్, అయ్యన్న, శ్రీనివాసరెడ్డి, గోవింద్, మధుకర్, జహీర్, జానీమియ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



ఈ నెల 13 పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికలు సజావుగా,ప్రశాంతమైన వాతావరణంలో జరుగుటకు ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్టు ఎస్పీ చందనా దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి ఎస్పీ పర్యవేక్షణలో ఇద్దరు అడిషనల్ ఎస్పీలు, 9 మంది డిస్పీలు,37 మంది సీఐలు,84 మంది ఎస్ఐలతో కలిపి మొత్తం 3000 మంది సిబ్బంది, 7 కంపెనీల కేంద్ర బలగాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. వీటితో పాటు 5 ప్లాటున్ల టీఎస్ఎస్పి సిబ్బంది,పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్, స్ట్రయికింగ్ ఫోర్స్ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 313 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇక్కడ కేంద్ర పార మిలటరీ బలగాల ద్వారా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును పారదర్శకంగా వినియోగించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం 5 గంటల నుంచి 144 సెక్షన్ అమలులో ఉన్నందున గుంపులుగా 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని పేర్కొన్నారు. ఓటర్లను ప్రలోబ పెట్టే డబ్బు,మద్యం ఇతర సంబంధిత వస్తువులు ఎవరైనా పంచితే వెంటనే సి.విజిల్ యాప్ లో అప్ లోడ్ చేయుట కానీ డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

పోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొనాలి

- 90 శాతం ఓట్లు పోలయ్యేలా చూడాలి
- ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్
- బాధ్యతగా ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలి
- కలెక్టర్ హరిచందన దాసరి పిలుపు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఈనెల 13న పార్లమెంటు ఎన్నికలకు జరగనున్న పోలింగ్ లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం ఓట్లు పోలయ్యే విధంగా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పిలుపునిచ్చారు ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన క్యాండిల్ వాక్ ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఎన్జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు వచ్చిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం మంచి శాంతియుత వాతావరణం లో ఉన్న నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంలో 61,000 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని, అయితే గతంలో 61 నుండి 64శాతం ఓటింగ్ నమోదైనట్టు తెలుస్తున్నదని, అలాకాకుండా ఈనెల 13 న లోక సభకు జరుగనున్న పోలింగ్ లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లోక సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతుందని, అందరూ వచ్చి ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని అన్నారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు కొత్తగా 601,000 మంది నూతన ఓటర్లుగా నమోదయ్యారని, మన భవిష్యత్తు కోసం, మన కోసం తప్పనిసరిగా ఓటు వేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యానికి ఒక వెలుగును తీసుకువచ్చే విధంగా చూడాలని అన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు వేస్తామని క్యాండిల్ వాక్ కు వచ్చిన వారందరి చేత ఎన్నికల వ్యయపరిశీలకులు, జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం క్యాండిల్స్ చేత పట్టుకొని క్యాండిల్ వాక్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఇతర జిల్లా అధికారులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

హస్తం గుర్తు పై ఓటు వేయండి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యంత భారీ మెజార్టీతో గెలిపించేందుకు హస్తం గుర్తుపై ఓటు వేయండి నియోజకవర్గంలోని ప్రజలందరికీ అండగా ఉండి ఆదుకునే బాధ్యత నాది అని భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తీర్పు మాదిరిగా దేశంలో కూడా బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి పాలించాయని మండిపడ్డారు. పేద ప్రజల సంక్షేమం సబండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందనిన్నారు. బిజెపి ,బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు చేయి గుర్తుపై ఓటు వేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, పందుల భాస్కర్, జిట్టగొని సైదులు, కాటం వెంకన్న పాల్గొన్నారు.

మునగాలలో పోలింగ్‌స్టేషన్ల పరిశీలన

నవతెలంగాణ-మునగాల

కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రత్యేక అధికారి కె. జగదీశ్వర్‌రెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్‌స్టేషన్లను పరిశీలించారు.బరాకత్‌గూడెం,మునగాల, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, మాధవరం గ్రామాలలో పర్యటించి పోలింగ్‌స్టేషన్లలోని మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్‌దీన్ దయాల్,ఆర్ఐ రాధారెడ్డి, ఎంసీసీ టీం,పంచాయతీ కార్యదర్శులు, బీఎల్ఓలు, కరెంటు డిపార్ట్మెంట్ లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వైఎస్‌ఆర్‌టీపీ నాయకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

వైఎస్‌ఆర్‌టీపీ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ కామిశెట్టిరవికుమార్ శనివారం మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి నివాసంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సమక్షంలో ఆయన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా పద్మావతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీరారెడ్డి విజయానికి కృషి చేయాలని కేంద్రంలో కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గెల్లిరవి, కౌన్సిలర్లు వీర్లపాటి గాయత్రి, భాస్కర్, జక్కుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు మీసాల వీరబాబు కోరారు.శనివారం హుజూర్ నగర్ పట్టణంలో ఆ పార్టీ బలపర్చిన కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరి రఘువీం రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన 'బీజేపీ బందీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి వీరబాబు, కస్తాలసైదులు, రెడపంగురాము, మేళ్లచెర్వు సురేష్, కందుకూరి రాము, చిన్నలక్ష్మయ్య, రాజేష్, సోమపొంగు వీరబాబు, శోభన్‌బాబు, శరత్,మీసాల నర్సింహారావు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం నేరేడు చర్లలోని మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు ఎన్నికల అధికారిగా నిర్వహించిన 2024-2025 లయనిస్టిక్ సంవత్సరంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారితో పాటు ఉపాధ్యక్షులు, గ్యాట్ సభ్యులందర్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శిగా గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారిగా షేక్‌యూసుఫ్‌లను ఎన్నుకోగా గుండా సత్యనారాయణ, కర్రి సూర్యనారాయణ రెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు ఉపాధ్యక్షులుగా, గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులుగా చిత్రం విశ్వనాథం, యారవ సురేష్, నీల శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, సుంకర క్రాంతికుమార్, కందిబండ శ్రీనివాస్, లింగ బోయినరామకృష్ణ, వల్లూరు శ్రీనివాసరావు, ఎం.సైదులు, ఎం.వెంకట్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, చిలకరాజు శ్రీను, భువనగిరి అంజయ్య, గోళ్ళ సుధాకర్, గంటరంగారెడ్డి,ఉప్పుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



వికలాంగులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

పార్లమెంట్ ఎన్నికలలో వికలాంగులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాలని వీఎచ్ పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహీర్ బాబా శనివారం ఒక ప్రకటనలో కోరారు.నెల 13న పార్లమెంట్ ఎన్నికలలో వికలాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని,పోలింగ్‌కేంద్రాల్లో ప్రత్యేకమైన కిందిగదులు ఏర్పాటుచేయాలని,ర్యాంపులు,వీల్‌చైర్లు, ఆటో సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సహాయకులను ఏర్పాటు చేయడం బ్రెయిలీలిపితో ఉన్న ఈవీఎంలను దృశ్య శ్రావణ యంత్రాలను ఏర్పాటు చేయడం, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భారత్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు,నట్టె సత్య నారాయణ, కాల్వ శ్రీనివాస రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించామన్నారు.ఈ ర్యాలీలో పట్టణంలోని న్యాయ వాదులతో పాటు కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ కార్యకర్తలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి,అల్లం ప్రభాకర్‌రెడ్డి, ఎరగానినాగన్న, ఈడుపుగంటి సుబ్బారావు,దొంగరి వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, పల్లె వెంకట్‌రెడ్డి, ములకలపల్లి సీతయ్య ,సీపీఐ నాయకులు ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు,న్యాయవాదులు జక్కుల వీరయ్య, కుక్కడపు బాలకృష్ణ, సీహెచ్.యాదగిరి, వట్టికూటి అంజయ్యవెంకట్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.



రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ కోరారు.మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద రఘువీర్‌రెడ్డి గెలుపుకోసం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో దొంగరి రత్నమాల, ఉపాధికూలీలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలపరిధిలోని కోటినాయక్‌తండా వద్ద శుక్రవారం రాత్రి బైక్ ఆటో ఢీకొన్న ప్రమాదంలో రామన్న గూడెం గ్రామం కాశీగూడెంకు చెందిన షేక్‌సైదా (32)అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదా హైదరాబాద్ కు పని నిమిత్తం వెళ్లి తిరిగి వచ్చే క్రమం లో మండల పరిధిలో ని కోటి నాయక్ తండా వద్ద తాను నడుపుతున్న బైక్‌ను దంతాలపల్లి నుండి సూర్యాపేట వెళుతున్న ఆటో ఎదురెదురుగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలయ్యాయి.మృతుని తల్లి షేక్ బుజ్జమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బలహీన వర్గాలను దగా చేసిన బీజేపీని ఓడిద్దాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దళితులను, గిరిజనులు, బలహీన వర్గాలను దగా చేసిన బీజేపీని ఓడిద్దామని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ కోరారు.మండలపరిధిలోని దుపహాడ్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేండ్ల నుండి దళితులపై దాడులు, దౌర్జన్యాలు అక్రమ అరెస్టుల పేరుతో అణచివేస్తూ, వారి హక్కుల కోసం పోరాడిన వారిని అణగదొక్కిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పి ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో మండల నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ బుచ్చిరాములు, నెమ్మాది అడివయ్య, గుర్రం గోపాల్‌రెడ్డి, కత్తి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన ప్రచార ఘట్టం

- హోరెత్తిన ఉమ్మడి జిల్లా
- మూగబోయిన మైకులు
- నేడు కీలకం,రేపు పోలింగ్
- ప్రలోభాలకు ఎర,నగదు ,మద్యం పంపిణీకి భారీ ఏర్పాట్లు
- నేటి నుండి మద్యం షాపులు బంద్,
- నిబంధనల ఉల్లంఘనపై సి విజిల్ కు ఫిర్యాదు చేయాలి
- కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

కొన్ని రోజులుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో హోరెత్తిన్న లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం క్లైమాక్స్‌కు చేరింది.శనివారం సాయంత్రం ఆరు గంటలతో ప్రచారానికి తెరపడింది.దీంతో మైకులు మూగబోయాయి. పోలింగ్‌కు మరో 48 గంటల వ్యవధి ఉండడంతో అధికారులు నిఘా తీవ్రతరం చేశారు.ప్రలోభాల కట్టడికి ఎక్కడికక్కడే చర్యలు తీసు కుంటున్నారు. ప్రతిరోజు మైకులు, డిజె సౌండ్, ప్రచార గీతాలతో హోరెత్తిన గ్రామాలు, పట్టణాలు స్తబ్దతగా మారాయి. కొన్ని రోజుల నుండి ప్రచార కోలాహలంలో మునిగి తేలిన ప్రజలు ఇక ఓటు వేసేందుకు సిద్ధం కానున్నారు.ఓటు వేసేందుకు ఆదివారం ఒక్క రోజు సమయం మిగిలి ఉండడంతో ప్రలోభాల పర్వం కూడా షురూ అయ్యాయి.ఈ తంతును కట్టడి చేయడానికి పోలీసు అధికార యంత్రాంగం రంగంలో దిగాయి. గత పక్షం రోజులుగా నల్గొండ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు, పలు పార్టీలు,నాయకులు, కార్యకర్తలు సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారంలో మునిగి తేలారు. దీనికి తోడుగా జాతీయ, రాష్ట్ర నాయకులను ప్రచారాలకు రప్పించి ఓట్లు రాలే విధంగా ప్రచారం చేయించారు. పోటీచేసే అభ్యర్థులు తీరిక లేకుండా ప్రచారంలో పాల్గొన్నారు.ప్రధాన అభ్యర్థులు ప్రచార హోరుతో ప్రజల్లోకి వెళ్లారు. ప్రచార గడువు శనివారం చివరి రోజు కావడంతో అభ్యర్థులంతా ప్రచారంలో భాగంగా హడావుడి సృష్టించారు. సాయంత్రం ఆరు గంటలకు జిల్లా అంతటా నిబంధనలతో మూగబోయింది.సోమవారం 13 వ తేదీన పోలింగుకు మధ్య గడువు ఆదివారం ఒక్కరోజు మిగిలి ఉండటంతో ఈ రోజును అభ్యర్థులు కీలకంగా భావిస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థులు మాత్రం ప్రచారం సమాప్తం కావడంతో మిగిలిన 24 గంటల గడువును ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే దానిపై కసరత్తులు చేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు గడువు ముగి యడంతో పాటు ఇదే చివరిరోజు కావడంతో ప్రచారాన్ని అభ్యర్థులు హోరెత్తించారు..

ప్రలోభాలకు ఎర....

ఇందుకుగాను గ్రామ, పట్టణ, మండలకేంద్రాలలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడానికి అభ్యర్థులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందుకుగాను మద్యం, నగదు పంపిణీ కోసం తమ తమ అనుచరుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు డంపు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.



ఈ క్రమంలో ఓటుకు 500 నుండి 1000 ఇవ్వడానికి ప్రధాన అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు బహిరంగ విమర్శలు నెలకొన్నాయి. ఎక్కడ చూసినా కూడా ఫలానా అభ్యర్థి ఇంత ఇస్తున్నాడని, మరో అభ్యర్థి ఎంత ఇస్తున్నాడనే చర్చ ఓటర్ల మధ్య నెలకొంది. ఈ క్రమంలో ప్రధాన పోటీదారులు తమ కుటుంబ సభ్యులను, బంధుగణాన్ని రంగంలోకి దింపనున్నట్టు తెలిసింది. వీరి ద్వారా డబ్బులు, మద్యం పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా 12 వ తేదీ కీలకంగా మారింది. ఈరోజు ను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులు తపిస్తున్నారు.



జిల్లాలో గట్టి నిఘా....

ఇదిలా ఉండగా ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగం జిల్లాలో గట్టి నిఘా ను పెట్టింది. ప్రచారం గడువు ముగియగానే అధికారులు, పోలీసులు ఎక్కడికక్కడే తనిఖీలు నిర్వహించారు. నేటి నుండి పోలింగ్ అయిపోయేంత వరకు మద్యం షాపులు బంద్ కానున్నాయి. ఇదిలా ఉండగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సి విజిల్ కు సమాచారం ఇవ్వాలని,బల్క్ ఎస్ఎంఎస్ లు, సామాజిక మాధ్యమాల్లో ప్రచార పోస్టులు సైతం నిషేధం అని కలెక్టర్ వెంకట్రావు,ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. తెలిపారు.అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘించితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం.6 గంటల వరకు మద్యం అమ్మకాలు నిషేధమని పేర్కొన్నారు.11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు సభలు, సమావేశాలు పెట్టారదని, ప్రజలు గుంపులుగా ఉండొద్దని అదేవిధంగా 144 సెక్షన్ అమలో ఉంటుందని స్పష్టంచేశారు.

సోషల్‌మీడియాలో హల్‌చల్

అభ్యర్థులు గడువు చివరి రోజును సమయాన్ని, సెకండ్‌లను నిమిషాన్ని, గంటలను సద్వినియోగం చేసుకునేందుకు నానాయాతనలు పడ్డారు.ఇక ప్రచార ఘట్టం ముగియడంతో అభ్యర్థులంతా ఆదివారం, సోమవారాలను ఏ విధంగా తమకు అనుకూలంగా మార్చుకోవాలనే పనిలో పడ్డారు. ప్రధానంగా ప్రచారం ముగియడంతో అభ్యర్థుల మధ్య నెలకొన్న పోరు తార స్థాయికి చేరుకుంది. ఎవరు గెలుస్తారో అనే చర్చ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఈ క్రమంలోనే అభ్యర్థుల తరఫున వారి అభిమానులు,అనుచరులు సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇందులోనే సందట్లో సడేమియా లాగా పలు సర్వేలు పోస్టింగ్‌లతో వైరల్ అవుతున్నాయి. పోలింగ్ గడువుకు ఇంకా 48 గంటలు మిగిలి ఉండటంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. 13న జరిగే పోలింగ్ అనంతరం అభ్యర్థులలో గెలిచే విజేత ఎవరన్నది జూన్ 4 న జరిగే కౌంటింగ్‌తో తేలనున్నది.

చేతివృత్తిదారుల సంక్షేమం పట్టని మోడీని ఓడించాలి

- కేజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మద్దిరాల

చేతివృత్తి దారుల సంక్షేమాన్ని పట్టించుకోని మోడీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని కేజీకేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని పోలుమల్లలో నిర్వహించిన వృత్తిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం చేతివృత్తి దారులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు.సబ్బండ వర్గాలకోసం పోరాటం చేసే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే మనకోసం పార్లమెంట్‌లో గొంతు వినిపిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లుగీతకార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు, సంఘం సీనియర్ నాయకులు అబ్బగాని భిక్షం, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ, సంఘం నాయకులు మద్దెల కోటయ్య, ఆకులమల్లయ్య, సైదులు, కృష్ణ, పాలబిందెలఇస్తారు, కత్తిసోమయ్య, చింతగింది వెంకన్న,చామకూరిలింగయ్య మావునూరి నర్సయ్య పాల్గొన్నారు.





కాంగ్రెస్ ఇచ్చే వాగ్దానాలన్నింటిని నెరవేరుస్తుంది

- తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ గెలుస్తుందని జోస్యం చెప్పారు. ఇచ్చిన 6 గ్యారంటీలో ఇప్పటివరకు ఐదు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. మహిళలు ఎక్కడికి పోవాలన్నా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే 500 రూపాయలకే గ్యాస్ ఇస్తుందని, పది లక్షల ఆరోగ్యశ్రీ ని అందిస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించి ఘనత కేవలం కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు.ఈనెల 13న జరిగే ఎంపీ ఎలక్షన్‌లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తి, 19 వ వార్డు మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న,జ్యోతి కరుణాకర్, భాస్కర్‌నాయక్, వాసవిశెట్టి వెంకన్న, తండారమేష్, బోపాని శ్రీకాంత్, ఉపేందర్, మహమ్మద్, ఎర్ర పృథ్వీర్‌రెడ్డి, గుండుమల్ల రాజేష్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించండి



నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నల్లగొండ స్థానం గురించి ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు కోరారు.శనివారం నేరేడుచర్ల ప్రధాన వీధులలో జరిగిన ఎన్నికల ప్రచార ముగింపు కార్యక్రమంలో వారు మాట్లాడారు.దేశంలో తిరిగి నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రతిరోజు ప్రకటనలు గుప్పిస్తున్నారని, కానీ ముస్లిములకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉన్నాయా ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఐదు గ్యారెంటీలలో ముస్లిములకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించలేదని, అసలు ముస్లిములకు పత్యేక రిజర్వేషన్ లేవని ఈ మాత్రం కూడా తెలియని రాజకీయ అజ్ఞానులు ఎన్డీఏకూటమిలో ఉండడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, అలక సరిత సైదిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, కొణతం చిన్న సీతారాంరెడ్డి, కొదమ గుండ్ల నగేష్, చిలకరాజు శ్రీను, రాచకొండఅజయ్, యామిని వీరయ్య, రావులసత్యం, కొమ్మరాజు వెంకట్, టీడీపీ మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య, పాండునాయక్, తాళ్ల సురేష్‌రెడ్డి, ముళ్ళ జానయ్య, ఎడ్ల సైదులు, నక్కరమాదేవి, మంగమ్మ, గజ్జల కోటేశ్వరరావు, మచ్చ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా వామపక్షాలు పనిచేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

రఘువీర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పనిచేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో సీపీఐ(ఎం), కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం గ్రామ మాజీ సర్పంచ్ మేరీగా ఉపేందర్,ఉపసర్పంచ్ యాదాల వీరస్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

దోస్త్ ఆన్‌లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

దోస్త్ ఆన్‌లైన్ ద్వారా డిగ్రీ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు త్రివేణి డిగ్రీ కళాశాల విద్యాసంస్థల చైర్మెన్ బాణాల వసంత వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం కళాశాల బ్రోచర్ విడుదల సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు సైన్స్, కామర్స్, ఆర్ట్స్, కోర్సులలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వ, ప్రయివేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులే ఎక్కువ శాతం ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





ఓటర్లకు భద్రత కల్పించడం పోలీసు విధి

- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-కోదాడరూరల్

ఓటర్లకు భద్రత కల్పించడం పోలీసు విధి అని ఎస్పీ రాహుల్‌హెగ్డే అన్నారు. శనివారం పట్టణంలో తమిళనాడు హెమ్‌గార్డ్స్‌కు, అరుణాచల్‌ప్రదేశ్ సాయుధ సిబ్బందికి, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి ఎన్నికల రోజు విధులపై దిశా నిర్దేశం చేసి మాట్లాడారు.పోలింగ్ బూత్‌లోకి సెల్‌ఫోన్స్ అనుమతించవద్దన్నారు.ఎన్నికల సామాగ్రికి, ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు భద్రత కల్పించడం పోలీసు విధి అన్నారు.పోలీసులు ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100, 200 మీటర్ల లోపు ఆంక్షలు అమలు చేయాలన్నారు.బూత్‌ల వద్ద బారీకేడ్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.పోలింగ్‌బూత్ అధికారి అనుమతి లేకుండా బూత్‌లోకి వెళ్లొద్దన్నారు.పోలింగ్ సెంటర్ వద్ద ఏదైనా సమస్య వస్తే రూట్ అధికారులకు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.అందరి అధికారుల ఫోన్‌నెంబర్స్ జాబితా అందుబాటులోకి తెచ్చామన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ వీరరాఘవులు, స్థానిక సీఐ రాము,ఎస్సైలు, సెంట్రల్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో బీఆర్ఎస్ ఖాళీ!

- కాంగ్రెస్‌లో పెరిగిన చేరికలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కారు పార్టీ నేతలు మూకుమ్మడిగా రాజీనామా చేసి హస్తం గూటికి చేరుతున్నారు.దీంతో కారు పార్టీ గ్రామాల్లో కాలి అవుతుంది.మండలంలోని లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు గార్లపాటి స్వర్ణ, గాజుల మల్కాపురం మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి ఏడుగురు వార్డు సభ్యులతో, భక్తాలపురంలో నల్లపు రామ్మూర్తి, సింగారెడ్డిపాలెంలో పేర్ల శ్రీధర్ నాయకత్వంలో, మాచారం మాజీ సర్పంచ్ అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, ముదిరెడ్డి రంగారెడ్డి, రణపంగ దుర్గయ్య, బీఆర్ఎస్ మండల కార్మికవిభాగం అధ్యక్షుడు గూడపూరి ఉపేందర్, దూపహాడ్‌లో మాజీ వార్డు సభ్యులు మల్లెపల్లి వీరభద్రం నాయకత్వంలో వివిధ గ్రామాలలో ముక్కుమ్మడిగా రాజీనామాలు చేసి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ జెండాలు కప్పి ఆహ్వానించారు. దీంతో ఆయా గ్రామాల్లో కారు ఖాళీ అవుతుండగా కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతుందని మండలంలో చర్చ నడుస్తుంది అయితే నిన్నటివరకు కాంగ్రెస్‌లో ఉండి అధికారంలో లేనప్పుడు పార్టీకై పనిచేసిన వారు, కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారు కలిసి ఒకే తాటిపై పార్టీ బలోపేతానికి పని చేస్తారో లేక మళ్ళీ ఎవరికి వారు వర్గాలుగా విడిపోతారో వేచి చూడాల్సి ఉంది.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
ఆదివారం మే 12, 2024 www.navatelangana.com

ఓటరు చీటీ... సమాచారం కోసమే

- పోలింగ్ రోజు పాటో గుర్తింపు కార్డు తప్పనిసరి

నవతెలంగాణ-బొమ్మలరామారం

చాలా మంది ఓటర్లు తమకు బీఎల్ఓలు ఇచ్చిన ఓటరు (పోల్) చీటీ పట్టుకుని పోలింగ్ కేంద్రానికి వెళ్ళారు.చాలా సమయం వరుసలోని నిలుచుని తీరా కేంద్రంలోని వెళ్లిన తర్వాత పోల్ చీటీ కాకుండా ఇంకా ఇతర గుర్తింపు కార్డు ఏదైనా ఉందా అని ఎన్నికల అధికారులు అడుగుతే చాలామంది దగ్గర నుంచి లేదని సమాచారం వస్తుంది. ఓటేయడానికి ఏదో ఒక గుర్తింపు కార్డు కావాలంటే మళ్లీ వెనుకకు వచ్చి ఇబ్బందులు పడడం చూస్తుంటాం. అందుకే ఓటేయాలి అంటే తప్పనిసరిగా సంబంధిత ఓటర్ ఫోటోతో కూడిన గుర్తింపు కార్డు వెంట ఉంచుకోవాల్సిందే. ఎన్నికల అధికారులు అందజేస్తున్న చీటీ పోలింగ్ కేంద్రం, జబితాతో ఓటర్ క్రమసంఖ్య తదితర సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. అందుకే ఎన్నికల సంఘం కొన్ని రకాల గుర్తింపు కార్డులను సూచించింది. ఓటర్ ఫోటో గుర్తింపు కార్డు,ఆధార్ కార్డు, ఉపాధి హోం జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఇందులో ఏదో ఒకటి ఓటర్ వెంట తీసుకెళ్తేనే ఓటు వేసే అవకాశం ఉంది. అంతేకాకుండా ఎన్నికల సిబ్బంది మన వెంట తెచ్చుకున్న కార్డులను నమోదు చేస్తారని గుర్తించాలి.

రామన్నపేటలో మాజీ ఎమ్మెల్యే ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట



బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేషం కారు గుర్తుకు ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, నాయకులు బందెల రాములు, సాల్వేర్ అశోక్, బొడ్డు అల్లయ్య, మిర్యాల మల్లేష్, ఎస్కే చాంద్, బాసాని రాజు, ప్రవీణ్ కుమార్, గాదే రాము, జాల అమరేందర్ రెడ్డి తదితరులున్నారు.

ప్రజల కోసం పోరాడుతున్న నాకు...

ఒక్క అవకాశం కల్పించండి

- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-వలిగొండరూరల్



వలిగొండరూరల్

నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న తనను రాజకీయంగా చూడకుండా ప్రజల కోసం పోరాడే అభ్యర్థిగా ఓటేసి గెలిపించాలని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత 35 ఏండ్లుగా ఈ ప్రాంత ప్రజా ఉద్యమాల పట్ల అనేక పోరాటాలు నడిపిన నాకు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తూ ఒక అవకాశం కల్పించి ఎంపీగా గెలిపించాలని రాజకీయంగా చూడకుండా ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు డబ్బున్న బడా నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని ప్రజల కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిగా ముందుకు వచ్చిన తన పట్ల మంచి నిర్ణయం తీసుకొని ఓటు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఇప్పటికే ఎన్నికలు జరిగాయని మూడుసార్లు ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ఏనాడు గ్రామాలను ప్రజలను పట్టించుకోలేదని అటువంటి వారందరికీ తగిన బుద్ధి ఈ ఎన్నికల్లో చెప్పాలని కోరారు. తనను ఎంపీ గా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు భువనగిరి కేంద్రంగా అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కలుకూరి రామచందర్, శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహ,ఆకుల మారయ్య, మాడుగుల వెంకటేశం, రొండి మల్లేశం, నాగేల్లి లక్ష్మయ్య, రొండి రాములు, చేగురి రాములు, మెట్టు లక్ష్మమ్మ, మాడుగుల కృష్ణవేణి, సిర్పంగి స్వప్న, వేముల జ్యోతి బస్, తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ ని గెలిపించాలని బైక్ ర్యాలీ

ఆలేరుటౌను : భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరుతూ ఆలేరు మండల వ్యాప్తంగా శనివారం సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. గొలనుకొండ గ్రామంలో ఆ పార్టీ



ఆలేరుటౌను

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు.ఈ ర్యాలీ గొలను కొండ ,తూర్పు గూడెం, శరాజీ పేట, టంగుటూరు, శ్రీనివాస పురం, పటేల్ గూడెం, శివలాల్ తండా, గుండ్ల గూడెం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఈశ్వర్, కిషోర్, పట్టణ కార్యదర్శి ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ మోరి గాడి చంద్ర శేఖర్, సీఐటీయూ మండల కార్యదర్శి మొరి గాడి రమేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్యరాజయ్య, జూకంటి పౌలు, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, దాసి శంకర్,బుగ్గ నవీన్, సంఘీ రాజు, వాలి, అంజయ్య, పుట్టల రత్నం సుధాకర్ రెడ్డి, గణగానిమల్లేష్ ,అశోక్, నితిన్, బోడ హనుమంత్, చెన్న రాజేష్, టి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలనిఆ పార్టీ మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో శుక్రవారం రాత్రి ఆ పార్టీ మండల సభ్యులు రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కర పత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య , బోడ హనుమంతు, గ్రామ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

బీబీనగర్ : భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రజలను కోరారు. శనివారం నాడు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని చైతన్యవంతమైన ప్రాంతం మన భువనగిరి అని పోరాటాలకు నిలయంగా నిలిచిన కేంద్రమని అన్నారు. అలాంటి ప్రాంతం నుండి ఎర్రజెండా ముద్దుబిడ్డ ఆయన ఎండి జాహింగిర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపే సమయం ఆసన్నమైందని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటం జరిగిన గడ్డ భువనగిరి అని అన్నారు. కరువుతో జనం ప్రాణాల పోతుంటే అంబలి అందించింది ఈ తెలంగాణ అని అన్నారు. ఆర్టీసీ అమ్ముతుంటే అడ్డుకున్నది ఈ గడేనని కరెంటు చార్జీలు పెంచి ప్రజలను చీకట్లో మగ్గే విధంగా చేసే కుతంత్రాలపై అగును లేచి చారిత్రాత్మక విద్యుత్ పోరు తెర లేపిన పోరాటగడ్డ ఇది అని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు. అందుకే బిజెపి బందిఖానగా తెలంగాణ చేయొద్దని విజ్ఞప్తి చేశారు, దేశం మొత్తం బిజెపి నుండి విముక్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ దేవేందర్ రెడ్డి, టంటం వెంకటేష్, బండారు శ్రీరాములు, బాలబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మన పేదల కోసం పార్లమెంటులో ప్రశ్నించడానికి మన పేదోడు జహంగీర్ పార్లమెంట్ చట్టసభల్లో ఉండాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్ అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోసం మండలంలోని బోగారం, నిధానపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సుత్తి కొడవలి నక్షత్రం గురించి ఓటు వేయాలని ఓటర్లను కలుసుకొని అభ్యర్థించారు. ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి, ప్రజల పక్షాన పార్లమెంటులో పోరాడేందుకు పోటీపడుతున్న జహంగీర్ ను ఉపాధి హామి కూలీలు ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాలకు గురికాకుండా నిస్వార్థపరుడికి నిజాయితీగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ నాయకులు కూనూరు మల్లేష్, తెల్జూరి మల్లేష్, అప్పం సురేందర్, కూనూరు దాసు, తేల్జూరి మహేష్, కడారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట

మోత్కూర్ : చేనేత పరిశ్రమను నిర్లక్ష్యం చేసి, కార్మికులకు పనులు కల్పించకుండా, చేనేత కుటుంబాల ఆత్మహత్యలకు కారణమైన, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలను ఓడించి, కార్మికులకు అండగా, సమస్యలపై పోరాడుతున్న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మికులను కోరారు. శనివారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలోని, చేనేత కుటుంబాలను కలసి జాహంగీర్ ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఈ పదేండ్ల మోడి పాలనలో, ఎన్నడూ లేని విధంగా, చేనేత బట్టలు, ముడిసరుకులపై, జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేయడమే కాక, గతంలో ఉన్న అనేక సంక్షేమ పథకాలను, చేనేత సంక్షేమ బోర్డును కూడ రద్దు చేసిందని గుర్తు చేశారు.. ప్రజా సమస్యలపై, కార్మికుల పక్షాన పోరాడుతున్న, ఎండీ జాహంగీర్ గారి సుత్తి కొడవలి నక్షతం గుర్తుపై ఓటువేసి, కార్మిక నాయకుణ్ణి గెలిపించు కోవాలని, చేనేత కార్మికులను కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు, చింతకింది సోమరాజు, లక్ష్మి, వడ్డేపల్లి లక్ష్మణ్, లక్ష్మమ్మ కవిత, నాయకులు ప్రభాకర్, చంద్రయ్య, పాల్గొన్నారు.



మోత్కూరు

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి



పోలింగుకు అన్ని ఏర్పాట్లు చేశామని, 13 వ తేదీన ప్రజలందరూ తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కె జెండగే విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ లతో కలిసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి 2141 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు కలిపి మొత్తం 18 లక్షల 8 వేల 585 ఓటర్లు ఉన్నారని, వీరిలో 8లక్షల 98 వేల 416 మంది పురుషులు, 9 లక్షల 10 వేల 90 మంది స్త్రీలు, 46,665 మంది దివ్యాంగులు, 10,945 మంది 85 ఏండ్ల వయస్సు పైబడిన వారు, 79 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకమైన ఎన్నికల నిర్వహణకు మొత్తం 245 సెక్టార్ ఆఫీసర్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారన్నారు.పోలింగ్ కేంద్రాలకు వచ్చే సినియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు వసతులు కల్పించినట్లు తెలిపారు. సెక్టార్ ఆఫీసర్ల వద్ద కొన్ని రిజర్వు ఇవిఎం యంత్రాలను అందుబాటులో వుంటాయి, ఎక్కడైనా సమస్య వస్తే రిజర్వు ఇవిఎం యంత్రాలను వాడడం జరుగుతుందని తెలిపారు. ఇబ్రహింపట్నం అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి ఇబ్రహింపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలోని గురునానక్ ఇనిస్టిట్యూషన్ టెక్నికల్ క్యాంపస్ లో, మునుగోడు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి చండూరులోని డాన్‌బాస్కో జూనియర్ కాలేజీలో, భువనగిరి అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి ఆరోరా హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజీలో, నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో, తుంగతుర్తి అసెంబ్లీ సెగ్మెంట్కు సంబంధించి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ గోదాములో, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్కు సంబంధించి ఆలేరు ఇండోర్ స్టేడియంలో, జనగాం అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి జనగాం లోని సోషల్ వైల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఇవిఎం స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం పార్లమెంట్ నియోజక వర్గానికి సంబంధించి భువనగిరి పట్టణంలోని ఆరోరా హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అకాడమిలో కౌంటింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్‌కు48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఈ సందర్భంగా గోదాములు, ఫంక్షన్ హాల్సు, రిసార్ట్స్, ఫార్మ్ హౌజ్లు తదితర చోట్ల నిఘా టీములు రైడ్స్ జరుపుతాయన్నారు. ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానితో పాటు వెంట ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్ తేవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేశామని, అందరూ సహకరించాలని కోరారు.

పీఏసీఎస్ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలి

- బీఆర్ఎస్, బీజేపీ నాయకుల ఆరోపణలు
- అవినీతిని నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధం : పీఏసీఎస్ చైర్మెన్



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నారాయణపురం పీఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి తన నాలుగేళ్ల పదవీకాలంలో సుమారుగా రూ.6,7కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు పలువురు బీఆర్ఎస్,బీజేపీ నాయకులు సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారు. అవినీతి పై నిలదీసిన అదుకే అధికార పార్టీ అయిన కాంగ్రెస్‌లో చేరినట్లు వారు ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు పండించిన దాన్యం బస్తాకు మూడు కిలోలు అదనంగా తూకం వేస్తూ రైతుల శ్రమల దోచుకున్నట్లు వారు ఆరోపించారు.పెట్రోల్ బంకు ఏర్పాటు పేరుతో రైతుల డబ్బులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపించారు. నీతి, నిజాయితీకి మారుపేరుగా ఉండే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అవినీతిపరులను పార్టీలో చేర్చుకోవడంతో వ్యక్తిగతంగా, పార్టీకి నష్టం జరుగుతుందన్నారు.జంగారెడ్డి అవినీతి పై ఉన్నత స్థాయి అధికారులతో న్యాయ విచారణ జరిపించాలని వారి కోరారు. ఆరోపణలు చేసిన వారిలో సూరపల్లి శివాజీ, జక్కడి ధనవంత రెడ్డి,నర్రి నరసింహ, తెలంగాణ బిక్షం తదితరులు ఉన్నారు.

అవినీతి నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధం:(జక్కిడి జంగారెడ్డి పీఏసిఎస్ చైర్మన్ నారాయణపురం)



అఖిలపక్ష నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు న్నాను.తాను ఏటువంటి తప్పు చేయలేదు.అవినీతి నిరూపిస్తే ప్రాణ త్యాగానికి సిద్ధం. తను ఏ నిర్ణయం తీసుకున్న పాలకవర్గంతో సమీక్ష సమావేశం నిర్వహించి మెజార్టీ సభ్యుల నిర్ణయాలతో చేస్తాను.పార్టీ మహ మారినందుకే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.వరి ధాన్యం కొనుగోలు తూకం విషయంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదు.

'మోడీ హటావో.. ఇండియా బచావో'

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మతతత్వ బీజేపీ పార్టీ కి తప్ప మీ ఇష్టం ఉన్నవారికి ఓటు వేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెనావత్ జలంధర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.పేదలకు చేయల్సిన దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీ పెట్టుబడిదారులకు చెందేటట్లు చేశారన్నారు.10 సంవత్సరాల కాలంలో గిరిజనులకు తీరని అన్యాయం చేశారన్నారు. బీజేపీని ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగం పరిరక్షించబడాలంటే బీజేపీని ఓడించాలని కోరారు.

బీఆర్ఎస్‌ను గెలిపించండి

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ - భువనగిరి



బీఆర్ఎస్ ప్రజలు ఆదరిస్తున్నారని వారందరూ ఓటు వేసే విధంగా కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం భువనగిరిలో టిఆర్ఎస్ పార్టీ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాలు,కోలాట బృందాలతో పూలు చల్లుతూ అభ్యర్థి క్యామ మల్లేష్ కు స్వాగతం పలికారు..జై కేసీఆర్, జయహెూ బీఆర్ఎస్ నినాదాలతో హెూరెత్తించారు. బైక్ ర్యాలీ అనంతరం మంత్రి జగదీశ్వర్ రెడ్డి భువనగిరి ఫంక్షన్ హాల్ ల ఏర్పాటు చేసిన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ ర్యాలీలో సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే లు పైల శేఖర్ రెడ్డి , గాదరి కిషోర్ ,బూడిద బిక్షమయ్య గౌడ్ ,జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ :భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోరుతూ శనివారం పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పోరెడ్డి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, కౌన్సిలర్లు శ్రీకాంత్ బేతి రాములు, కొలుపుల హరినాథ్ , బింగి రవి, జింకల రామకృష్ణ, సరాబు సంతోష్, కటకం మల్లేష్, ఆలేటి బాలకృష్ణ, కొత్తం శంకరయ్య, సీస సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలో శనివారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ జోరుగా ప్రచారం నిర్వహించింది. ఆ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో కార్యకర్తలు అభిమానులు నాయకులు ప్రచారం చేశారు. సొంత గ్రామమైన జాలలో గొల్లపల్లి రాంరెడ్డి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.. బేగంపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ బోగ హరినాథ్ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.

పార్టీల ప్రచారం సమాప్తం

- డబ్బులు మద్యం పంపిణీ పై దృష్టి?

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల నిబంధనల మేరకు పార్టీల ప్రచారం సమాప్తం అయింది దీంతో 20 రోజులుగా హెూరెత్తిన మైకులు, నినాదాలు నిలిచిపోయాయి. శనివారం చివరి రోజు కావడంతో అన్ని పార్టీలు జిల్లా కేంద్రమైన భువనగిరి ప్రచారంపై దృష్టి సారించి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించారు. సీపీఐ(ఎం) మినహా మిగతా పార్టీలు డబ్బు మద్యం పంపిణీ పై దృష్టి సారించినట్లు సమాచారం. ఓటుకు రూపాయలు 300 నుండి 500 ఇచ్చే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. ఎన్నికల రోజు వరకు అప్రమత్తంగా ఉండాలని ఆయా పార్టీలు కార్యకర్తలకు పిలుపునిచ్చాయి. వలిగొండలో పెద్ద ఎత్తున మద్యంను పోలీసులు సీజ్ చేశారు.



అభివృద్ధి కోసం.. కాంగ్రెస్‌ను గెలిపించండి

- ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు .శనివారం సాయంత్రం న్యూ వివేరా హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ ఎస్ వై యూత్ కాంగ్రెస్ లో కాంగ్రెస్ పార్టీలో పీసీసీలంగా బలపరిచిన నాయకులకు ప్రచారానికి సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు 46 మండలాలు 960 గ్రామపంచాయతీలు 2149 పూతులలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం విస్తృతంగా నిర్వహించింది అన్నారు. ఏప్రిల్ 12 ఏడు నియోజకవర్గాల కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేసి ఇన్‌చార్జి రాజగోపాల్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు పోయినట్లు తెలిపారు. ప్రతిరోజు రెండు లేక మూడు మండలాల్లో రోడ్షోలు నిర్వహించినట్లు తెలిపారు. తన ప్రచారం చేస్తున్న సందర్భంలో ఎన్నో సమస్యలు అంశాలు చర్చకు వచ్చాయన్నారు. ముఖ్యంగా నీటిపారుదల సమస్య తీవ్రంగా ఉందన్నారు. 500 కోట్లు ఖర్చుపెడితే ధర్మారెడ్డి , పిలాయిపల్లి ,బునాది గాని కాలువ, ఆసిఫ్ నగర్ కాలువ బ్రాహ్మణ వెల్లంల కాలువలు పూర్తయ్యేటివని తెలిపారు. నాటి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో ఈ ప్రాంతం కరువు ప్రాంతంగా మారిందన్నారు. మూసి కాలుష్యం ప్రక్షాళన పెండింగ్ ప్రాజెక్టులు ఉన్నాయని తెలిపారు. పూర్తి స్థాయిలో విభజన చట్ట హామీలను కూడా నెరవేర్చడంలో మోడీ విఫలమైనరని తెలిపారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈ ప్రజలు రాష్ట్రంలో అధికారంలో తెచ్చిన విధంగా ఈ ప్రాంత సమస్యల కోసం తనను గెలిపించాలన్నారు, కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓట వేయలని కోరారు.

చామలను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బస్వాపురం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి ఓటు వేయాలని కోరుతూ శనివారం భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థినీ గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి వారికి చల్లని పానీయాలు ఇచ్చి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని వారికి వివరించి కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెక్కుల వెంకటేశం, మాజీ ఎంపీటీసీ మచ్చ మాలతి నరసింహ, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు, బూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్ : పాత పెన్షన్ విధానాలు రద్దుచేసి ఉద్యోగుల్ని అభద్రత భావానికి గురి చేసిందని తెలంగాణ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. లింగ అరుణ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో పెన్షన్ దారులను కలుస్తూ బిజెపిని ఓడించి లౌకిక ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసిన ఘనత బిజెపికి దక్కిందనిన్నారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడానికి నిర్ణయం చేసిన దానికి అడ్డుకట్ట వేసింది అని అన్నారు. బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో పెన్షనర్ల పట్ల దుర్మార్గంగా వ్యవహరించిందని తెలిపారు. ఎన్నికల్లో ప్రశ్నించే అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ రిటైర్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు, ఉపాధ్యక్షులు దాసరి అంజయ్య, గౌరవ సలహాదారులు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి మండలంలోని బొల్లేపల్లి, నాగిరెడ్డిపల్లి, నందనం, అనాజీపురం, తుక్కాపురం గ్రామాలలో శనివారం ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేసిన విషయాన్ని ఓటర్లకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ నెరవేరాలంటే ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మైలారం వెంకటేష్,మండల కార్యదర్శి బొల్లెపల్లి అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు వెలిశాల మురళి,మాజీ వార్డ్ మెంబర్స్ వెలిశాల కృష్ణ,శ్రీరాం బాలకృష్ణ,మామిడాల శ్రీనివాస్, ఎండి షాబుద్దీన్,బిట్టు సుధాకర్,ముద్ర పోయిన వెంకటేష్,షానూర్, రహీం,లింగం తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి కలెక్టరేట్

మోత్కూరు : భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ గెలుపు కోరుతూ మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ నరసింహారెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ పూజలు చేశారు, అనంతరం రామాలింగేశ్వర స్వామి ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు తరంపలు కాలనీలు తిరిగారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లివెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, వనం స్వామి, కూరేళ్ల కుమార్ తో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు చింతల విజయభాస్కర్ రెడ్డి, పి శ్రీనివాసరెడ్డి, కారుపోతుల వెంకన్న, బద్దం నాగార్జున రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, ఆకుల రవి, వీరస్వామి, అంబటి విజయకుమార్, మోహన చార్యులు, ఎర్రబెల్లి యాదయ్య తదితరులు చేరారు.

టీఎస్ఆర్జేసీ ఫలితాల్లో రాణించిన కోదాడ విద్యార్థులు

నవతెలంగాణ-కోదాడరూరల్

తెలంగాణ గురుకులాల్లో ఇంటర్ విద్య కోసం నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్ష టీఎస్ఆర్జేసీ ఫలితాల్లో పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ సమీపంలోని తేజ విద్యాలయ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు.





ఎంపీసీ విభాగంలో 150 మార్కులకు యలక మిథున్ సాయి 125/150 సాధించాడు. షేక్ రేహన్ 112/150 సాధించాడు. వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని రోళ్లవారిగూడెం, బక్కయ్య గూడెం గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మండల కోఆప్షన్ సభ్యులు దాదే సాహెబ్ ఆధ్వర్యంలో గ్రామంలోని 80 కుటుంబాలు శనివారం బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కట్ట రామారావు సమక్షంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు భారీ సోమయ్య, అనంతరెడ్డి, నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పారుపల్లిసత్యనారాయణ, చలసాని శ్రీనివాసరావు, కట్ట కృష్ణారావు, వెంకటయ్య, కోన సత్యనారాయణ, కరణం రామనర్సు, యాదగిరి,సురేష్, రాకేష్, సుభాని, నాగుల్‌మీరా, వెంకన్న పాల్గొన్నారు.

అభ్యర్థుల బలాలు,బలహీనతలు

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

రాష్ట్రంలో ఈనెల 13న పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి.భువనగిరి పార్లమెంట్ స్థానానికి మొత్తం 39 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.భువనగిరి పార్లమెంటులో కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ,సీపీఐ(ఎం) పార్టీ లకు చెందిన అభ్యర్థులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,క్యామ మల్లేష్,బూర నర్సయ్య గౌడ్,ఎండి.జాహంగీర్ ల మధ్య చతుర్ముఖ పోటీ జరుగ నుంది.ఈ చతుర్ముఖ పోటీ లో విజయం ఎవరిని వరిస్తుందో చూడాల్సివుంది.రాష్ట్రం లో కాంగ్రెస్ అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే వంట గ్యాస్ వంటి పథకాలతో పాటు,కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం,జోష్ తనను గెలిపిస్తాయనే ధీమాలో చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉండగా,పూర్తి స్థాయిలో రైతులకు అందని రైతు బంధు,రూ.500 ల గ్యాస్ పంపిణీ,అమలుకు నోచుకోని ఆరు గ్యారంటీ పథకాల వ్యతిరేకతే తనను గెలిపిస్తాయని బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ధీమా తో ఉన్నారు.హిందుత్వ వాదంతో పాటు,గత పదేళ్లగా ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రజలకు ఆయన మీద ఉన్న నమ్మకమే తనను గెలిపిస్తాయని బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అంటున్నారు.35 ఏళ్ల ప్రజా పోరాటం,నీతి నిజాయితీ,కార్మిక కర్షక పోరాటాలతోపటు కమ్యూనిస్టు పార్టీ పట్ల ప్రజలకు నమ్మకమే తనను గెలిపిస్తుందని సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నమ్మకంతో ఉన్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థుల కు సంబంధించి ప్రజల్లో ఉన్న బలాలను,బలహీనతలను పరిశీలించినట్లయితే ఈ కింది విధంగా ఉన్నాయి.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి

బలం: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడం.కాంగ్రెస్ హవా వీస్తుండడం.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహితుడు కావడం.ప్రజా సంక్షేమ పథకాల పట్ల ప్రజల ఆకర్షితులై ఉండడం.భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలే గెలుపొంది ఉండడం. పుష్కలంగా డబ్బులు ఉన్నాయని ప్రజల్లో ప్రచారం జరగడం.

బలహీనతలు: ప్రజలతో మమేకమై పోకపోవడం. కార్యకర్తలకు పరిచయమైన వ్యక్తి కాకపోవడం.నిత్యం జనాల మధ్య ఉండకపోవడం.రెడ్డి సామాజిక వర్గానికి తక్కువ ఓటు బ్యాంకు ఉండడం.సంస్థా గతంగా తక్కువ మంది ప్రజాప్రతినిధులు కలిగి ఉండడం. పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం.

బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్

బలం: ఆర్థికంగా సంపన్నుడు కావడం.బీసీ యాదవ సామాజిక వర్గాల ఓటు బ్యాంకు ఎక్కువగా ఉండడం.టిఆర్ఎస్ కు ఎక్కువగా సంస్థాదతంగా ఓటు బ్యాంకు కలిగి ఉండడం. కేసీఆర్ కెసిఆర్ అండ దండలు ఉండడం.జనగాం ఒక ఎమ్మెల్యే గెలవడంతో పాటు,మిగతా ఆరుగురు సల్ప ఓట్లతో ఓడిపోయి ఓటు బ్యాంకు కలిగి ఉండడం.మాజీ ఎమ్మెల్యేలు సహకరించడం.

బలహీనతలు: ఎన్నికలకు ముందే పార్టీ మారడం.ఒకే ఎమ్మెల్యే గెలుపొందడం. ఒక ఇబ్రహీంపట్నం తప్పితే మిగతా నియోజకవర్గం వర్గాల్లో పరిచయాలు లేకపోవడం. కింది స్థాయి నాయకులతో పరిచయాలు లేకపోవడం.మాజీ ఎమ్మెల్యేల పైనే ఆధారపడి ఉండటం.మాజీ ప్రజాప్రతిలో ఎక్కువ మొత్తంలో పార్టీలు మారడం.

బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

బలం: ఈ ప్రాంతం నుంచి గతంలో గెలుపొందిన పరిచయాలు ఉండడం.డాక్టర్ గా పరిచయస్తుడై ఉండడం.మోడీ అండదడలు ఉండడం.బీసీ గౌడ సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండడం.హిందుత్వ ఎజెడాతో ముందుకు పోవడం.దేశంలో మోడీ ప్రభంజనం వీస్తుండడం.

బలహీనతలు: భువనగిరి పార్లమెంట్ ఒక్క ఎమ్మెల్యే కూడా గెలుపొంది లేకపోవడం.బీజేపీకి ఓటు బ్యాంకు తక్కువగా ఉండడం.సంస్థా గతంగా తక్కువ ప్రజాప్రతితులు ఉండడం. మొదటినుంచి బిజెపి కాకపోవడం.బీజేపీ సీనియర్ల సహకరించకపోవడం.

సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండి జహంగీర్

బలం: భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉద్యమ కేంద్రాలుగా ఉండడం.గతంలోనూ ఆ పార్టీ వ్యక్తులు పార్లమెంటు సభ్యులుగా గెలుపొంది ఉండడం.సంస్థాగతంగా పార్టీ శాఖలు బలోపేతమై ఉండడం.గతంలో నకిరేకల్,ఇబ్రహీంపట్నం,తుంగతుర్తి,జనగాంలో ఎక్కువ కాలం పాటు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన చరిత్ర కలిగి ఉండడం. అన్ని వర్గాల ప్రజలకు పరిచయస్తుడు కావడం.అన్ని రంగాల్లో ఉద్యమ నాయకుడి గా గుర్తింపు కలిగి ఉండడం.35 ఏళ్లగా నిత్యం ప్రజల మధ్యనే ఉంది ప్రజా పోరాటాలు చేపట్టడం. నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడిగా పేరు పొందడం.

బలహీనతలు: ప్రస్తుతం ఒక్క ఎమ్మెల్యేగా లేకపోవడం. ఆస్తులు అంతస్తులు లేకపోవడం.సీపీఐ మిత్రపక్షం కలిసి రాకపోవడం.

జహంగీర్ గెలుపుతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నాంపల్లి

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి జహంగీర్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు.శనివారం నాంపల్లి మండల కేంద్రములో ఇంటింటి ప్రచారం చేసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.నాంపల్లి మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధికూలీల వద్దకు వెళ్లి కూలీల సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడారు. జహంగీర్ గెలుపుతో పార్లమెంట్‌లో పేద మధ్యతరగతి ప్రజల తరుపున పోరాడేందుకు గొంతుక అవుతాడని, పదేండ్లకాలంలో దేశంలో మతోన్మాద బీజేపీ మహిళల పైన అత్యాచారాలు జరుగుతున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరించిందన్నారు.దేశంలో మరొకసారి బీజేపీ ప్రభుత్వానికి అధికారం ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి రిజర్వేషన్లను రద్దు చేయడం కోసం 400 సీట్లు గెలిపించాలని నాటకమాడుతుందన్నారు.ఆ పార్టీకి ఓటేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని మరో మణిపూర్‌ల తయారు చేస్తారని విమర్శించారు.కులం ,మతం పేరుతో, దేవుడి పేరుతో ఓట్లు అడిగి లబ్ది పొందాలనుకుంటున్నారని తెలిపారు.దేశానికి బీజేపీ అత్యంత ప్రమాదకరమైన సెక్యులర్ పదాలను తొలగించడమే నిదర్శనమని, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎండి జహంగీర్‌కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు.బీజేపీ పాలిస్తున్న రాష్ట్రాలలో మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని, అత్యాచారాలు చేసే వారికి బీజేపీ సపోర్ట్ చేస్తుందని పూలమాలలేసి తీసుకొస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాద బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమన్నారు.దేశంలో అన్ని ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ బడా వ్యక్తులకు అప్పచెప్పి పేద మధ్యతరగతి ప్రజలు కడుపు కొడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నికల ప్రచారానికి వచ్చిన అమిత్‌షా ముస్లిముల రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ చెప్పడం దేనికి సంకేతమని ప్రశ్నించారు.అన్ని కులాల వాళ్ళు, మతాలవారు సమానంగా ఉండాలని చెప్పాల్సిన కేంద్ర హోంమంత్రి ఇలాంటి పదాలు మాట్లాడుతున్నా ఎలక్షన్ కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఈ ప్రచారంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, వెంకన్న, లక్ష్మయ్య, సైదులు, వెంకటయ్య, అలివేలు, కవిత, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలి

- అత్యధిక మెజార్టీ ఇవ్వాలి
- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

అవినీతి అక్రమాలు చేసిన టిఆర్ఎస్కు బుద్ధి చెప్పినట్టే , ఇలాంటి అభివృద్ధి చేయని బిజెపికి బుద్ధి చెప్పాలని, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పలుకుడల వద్ద కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. చిన్న నీటిపారుదలను కాల్వల పనులను బి ఆర్ ఎస్ పార్టీ, మూసి ప్రక్షాళన కు నిధులు కేటాయించని బిజెపిని ఓడించాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పనులను పూర్తి చేస్తారని తెలిపారు. రైతులకు హామీ ఇచ్చిన విధంగా ఆగస్టు 15వ తేదీన 2 లక్షల రుణమాఫీ అవుతుందని తెలిపారు. నూతన రుణాలను తీసుకొని రైతులు సాగు విస్తరణ మరింత పెంచవచ్చు అన్నారు. బిఆర్ఎస్ ముందు చూపు లేకపోవడంతోనే రాష్ట్రంలో కరువు పరిస్థితులు ఉన్నా యన్నారు. సాగు నీటికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడం అందులో అవినీతి పాల్పడడంతో ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. బస్వాపురం ప్రాజెక్టుకు నీరు వస్తే ఈరోజు ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేది అన్నారు. భువనగిరి మున్సి పాలిటీ మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్, పిసిసి ఆహ్వానిత సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, అనీష్ చీస్తి, కే. సోమయ్య పాల్గొన్నారు.



నిరుపేదలకు అండ కాంగ్రెస్ జెండా

పెద్దవూర: పెద్దవూర మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఆదేశానుసారం ఇంటింటికీ తిరుగుతూ బ్యాలెట్ పేపర్ చూపిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిలారీ మురళీకృష్ణయాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊరె వెంకన్న, కోట అంజి, పాకాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిన్న కొడుకు కాదు.. దొంగ కొడుకు రేవంత్‌రెడ్డి

- బీజేపీకి ఓటేస్తే తెలంగాణ ఎడారే
- దుర్మార్గపు రాజ్యం పోవాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయండి
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్

అడగకపోయినా అన్నం పెట్టిన పెద్ద కొడుకు లాంటి కేసీఆర్‌ను వదిలి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. అధికారంలో కొచ్చినా కాంగ్రెస్ చేస్తున్న మోసాలను గుర్తించి పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి కోరారు. శనివారం నకిరేకల్ పట్టణంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలిపించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న కొడుకు అని చేరదీసిన ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ఆయన చిన్న కొడుకు కాదని దొంగ కొడుకు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చింది ఆరు నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయక వ్యంగ్యపు మాటలతో కాలయాపన చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓట్లు అడిగేందుకు సిగ్గుండాలని విమర్శించారు. ఎన్నికల్లో బిజెపికి ఓటు వేస్తే గోదావరి నీళు తెలంగాణ రాష్ట్రంలో పారమన్నారు. దీంతో తెలంగాణ ఎడారిగా మారడం ఖాయమన్నారు. తాగు సాగునీరు లేక ప్రజలు పూర్వపు దుస్థితిని ఎదుర్కొంటారన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపు రాజ్యం పోవాలంటే బీఆర్ఎస్ ను 16 స్థానాలలో గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడతాడన్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ చైర్మన్ సందీప్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, జడ్పిటిసి మార ధనలక్ష్మి నగేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.



కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చింతపల్లి

బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పడకంటి మల్లేష్‌గౌడ్ కోరారు.శనివారం చింతపల్లి మండలంలోని నిర్వహించిన మాల్ (వెంకటేశ్వర్‌నగర్)లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లా డారు.60 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కేవలం పదేండ్లలో జరిగిందని, దీనిని ప్రతిఒక్కరూ గమనించాల్సిన విషయమన్నారు. ఒక్క గుంట ఉన్న రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా ఇచ్చారని, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు దేశంలోనే గర్వించదగ్గ విషయమని తెలిపారు.ఆసరా పింఛన్లను పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రైతుల రుణమాఫీ చేయక రైతులను మోసం చేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ మోసాన్ని నమ్మొద్దన్నారు.ఈ ఈ కార్యక్రమంలో సురిగి జంగయ్యగౌడ్, పడకంటి కృష్ణయ్యగౌడ్, మోగుతాల దుర్గయ్యగౌడ్, పడకండి రాజుగౌడ్ పాల్గొన్నారు.



12 మార్లు ఎన్నికల బరిలో పెంట రమేశ్

- ఓటు విలువ, ప్రజాస్వామ్య పరిరక్షణ వివరిస్తూ ప్రచారం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది పెంట రమేష్ ఎంపీ అభ్యర్థిగా భువనగిరి పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే 12 సార్లు వివిధ ప్రజాప్రతినిధుల స్థానాలకు పెంట రమేష్ పోటీ చేశారు. వార్డు సభ్యులుగా, సర్పంచిగా, ఎంపీ టీసీగా, కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్‌గా, జెడ్పిటిసిగా, ఎమ్మెల్యేగా, ఎంపీ స్థానాలకు ఆయన ఎన్నికలలో పోటీ చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా, వివిధ పార్టీల బి ఫామ్‌తో పోటీ చేసిన ప్రజా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన పెంట రమేష్ ఒక్కసారి కూడా డిపాజిట్ దక్కకున్నా 30 ఏండ్ల నుండి ఆయన ఎన్నికలలో పోటీ చేస్తూనే ఉన్నారు. ప్రతి ఎన్నికలలో తన మేనిఫెస్టోను ప్రతి ఒక్కరూ అభినందిస్తూ ఆయనను గౌరవిస్తూనే ఉన్నారు. న్యాయవాద వృత్తిలో అనేకమంది ప్రజలకు ఎలాంటి డబ్బులు తీసుకోకుండా కోర్టులో న్యాయం జరిగే విధంగా వాదిస్తూ సేవలందిస్తున్న పెంట రమేష్ ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాప్రతినిధిగా ఎన్నికై ప్రజలందరికీ సేవ చేసే విధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగకుండా ఎన్నికలలో పోటీ చేస్తూనే ఉన్నారు. పెంట రమేష్ లాంటి ఉన్నత భావాలు ఉన్న వ్యక్తి తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజపేట మండలంలోని రాజపేట మండల కేంద్రంలో ఉండడం సంతోషించతగిన విషయమని అన్ని పార్టీల నాయకులు, యువకులు, మేధావులు అంటున్నారు.



పేదల కోసం నిజాయితీగా పనిచేసే జహంగీర్‌ని గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు మల్లులక్ష్మి

నవతెలంగాణ-మద్దిరాల



పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నీతి, నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మామిళ్లమడవ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇళ్ల,స్థలాల ధరల పెరుగుదల, ఉపాధి కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.వామపక్ష పోరాటఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తుందని తెలిపారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించే నాయకుడు జహంగీర్ అని, ఆయన్ను సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోటగోపి, వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండలనాయకులు కొంపెల్లినాగయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలు కృషి చేస్తున్న సీఎంరేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌను

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి దూసరి మురళీధర్ అన్నారు. ఆలేరు మండలం గుండ్లగూడం, శివలాల్ తండా గ్రామల లో, కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ పట్టణ సభ్యులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు 50వేల పైచీలకు మెజార్టీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలు, కిరణ్ కుమార్ రెడ్డికి లక్ష మెజార్టీ అందించాలన్నారు. వచ్చిన పది సంవత్సరాల కాలంలో ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి పాలకులు కృషి చేయలేదన్నారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇల్లు లేని వారికి ఇల్లు, రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుసరి ఆంజనేయులు గౌడ్, గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు చకిళ్ళ ప్రశాంత్, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు క్రాంతి నాయక్, సీనియర్ నాయకులు బాల్నే సోమయ్య, మైదం మల్లేష్, మైదాము రాములు, ఎగ్సెడ్డి మల్లారెడ్డి, ముద్దేపాక ఏలియా, మిట్ట బిక్షపతి, తేజావత్ మహబూబ్ ,మెట్ట చంద్రశేఖర్,కల్లూరి రాజు, మైదంసుభాష్, చేక్కిళ్ల క్రాంతి, కోళ్ల సందీప్ ఎర్ర ఆనంద్,బోప్పపురం ఆంజనేయులు, గొల్లపల్లి ఫిలిపు, ఎర్ర అనిలు, ఎర్ర ఫిలిప్స్, బీ సాయి, సోమ్లా నాయక్ , వశ్రీ నాయక్ ,కన్వార్ నాయక్, మహేష్‌నాయక్ పాల్గొన్నారు.



ఛామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-నూతనకల్

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, మందుల సూర్య కిరణ్ ధీమా వ్యక్తం చేశారు శనివారం మండల పరిధిలోని ఎర్రపహాడ్‌లో ఆ పార్టీ నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని నమూనా బ్యాలెట్ ను ఓటర్లకు చూపిస్తూ ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లింగల రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పసుల రవి, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, పసుల యాదగిరి, ఉమేష్ గౌడ్, సోమయ్య పాల్గొన్నారు.



చామలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 13నజరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భువనగిరిఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పిలుపునిచ్చారు శనివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు కాంగ్రెస్ మండలకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో మాదిరిగానే ప్రజలందరూ చైతన్యమై తుంగతుర్తి నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల కమిటీ అధ్యక్షులు వై.నరేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్,కాంగ్రెస్ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, తిరుమణి యాదగిరి, కిష్టునాయక్, రవినాయక్, ఎస్టీ సెల్ నాయకులు ప్రేమ్ ప్రసాద్, రామోజీనాయక్ పాల్గొన్నారు.



'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

నవతెలంగాణ-కోదాడరూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ఓడించి లౌకిక ప్రజాస్వామిక శక్తులను గెలిపించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు.శనివారం పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ముత్యాలు అధ్యక్షతన నిర్వహించిన టౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు.బీజేపీ 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. నల్లధనం తెచ్చి ప్రతి అకౌంట్‌లో రూ.12 లక్షల జమ చేస్తామని చెప్పినేటికీ చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తం నిర్వీర్యం చేస్తూ అక్రమంగా అప్పనంగా అంబానీ, అదానిలకు కట్టబెడుతుందని విమర్శించారు.కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులుఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు నారదాసు శ్రీనివాస్, గొర్రె ముచ్చు మరియన్న, కోయిలపొంగు కాటయ్య, పాల్గొన్నారు.



గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

నవతెలంగాణ-పెద్దవూర

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌కే సాధ్యమైందని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు.శుక్రవారం రాత్రి మండలంలోని పర్వేదుల,గేమ్యానాయక్‌తండా, కేకేతండా,పాల్తీతండా,జయరామ్‌తండా,పులిచర్ల,ఉట్లపల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నల్లగొండ పార్లమెంట్‌అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని పార్టీ ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, జిల్లా నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డిలింగయ్యయాదవ్, బీఆర్ఎస్ మండలనాయకులు దండ ఎల్లారెడ్డి,జిల్లా నాయకులు రామావత్ రవికుమార్, మాజీ సర్పంచ్ మండే సైదులు యాదవ్,వాసుదేవుల అంజిరెడ్డి, ఇంజా శ్రీనివాస్‌రెడ్డి, ఓర్సు శ్రీనివాస్, జయరామ్‌తండా మాజీ సర్పంచ్ చిన్నా,పాల్తీశంకర్‌నాయక్,పర్వేదుల దాస్‌శ్రీను, మాజీ ఉపసర్పంచ్ బాబు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్‌నాయక్,గోరటి భిక్షం, ఒంటెద్దు వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్‌గౌడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మే12. 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణలో ముస్లిం మైనారిటీలకు అన్ని రకాల ఆర్థిక అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ లోని ఎమ్మెల్యే నివాసంలో ముస్లిం మైనారిటీల చిరు వ్యాపారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనార్టీల మద్దతు కుందూరు రఘువీర్ రెడ్డికి ఉండాలని కోరారు .పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీనీ కేంద్రంలో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వత్య దేవేందర్ నాయక్, పున్న వెంకటేశ్వర్లు, ముక్క మాల వెంకటయ్య గౌడ్, నజీర్ అహ్మద్, ప్రముఖ న్యాయవాది గౌరీశంకర్, యున్యస్, ముస్లిం మైనార్టీ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూమి భుక్తి విముక్తి కోసం సాగిన మహోన్నతమైన వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వం కలిగిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మతోన్మాద బీజేపీ పాలన నుండి దేశాన్ని విముక్తి చేయాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పిల్లాయిపల్లిసాగునీరు కోసం అనేక ఉద్యమాలు పాదయాత్రలు చేసే ఈ ప్రాంతానికి సాగునీరు అందించడంలో సిపిఎం పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. భూమిలేని నిరుపేదలకు భూ పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట రామచంద్ర రెడ్డి ప్రసాదం విష్ణు మధు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట అభివృద్ధికి కృషి చేస్తాం

- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రెండవ తిరుపతిగా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి దేవాలయం ఉన్నా యాదగిరి గుట్ట పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట బస్టాండ్ ఏరియాలో యాదాద్రి దేవాలయం పరిధిలో దుకాణ సముదాయం ద్వారా వందలాది మందికి ఉపాధి ఉండేదని,దేవాలయం వెనకాల కొత్తగా ఏర్పాటు చేసిన బస్ స్టేషన్ వల్ల ఉపాధి కోల్పోతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు.యాదాద్రి ఆలయంలో నెలకొన్న సమస్యల పరిష్కరిస్తానని చెప్పారు. దేవాలయం అభివృద్ధి కోసం అఖిలపక్ష కమిటీ సమావేశాలు నిర్వహించి చర్చించి అభివృద్ధి చేస్తానన్నారు. దేవస్థానం పరిధిలో డిగ్రీ పీజీ కళాశాలలు ఏర్పాటు చేస్తానన్నారు.స్థానికులకు ఉపాధి అవకాశాలు కోసం కృషి చేస్తానన్నారు. గంధముల రిజర్వాయర్ ఏర్పాటు చేసి సాగు తాగునీరు సౌకర్యం కల్పిస్తానన్నారు. బుర్జువ పార్టీల అభ్యర్థులను ఓడించి వామపక్ష అభ్యర్థి అయిన తనను గెలిపించాలన్నారు.పేద ప్రజల కోసం ఎల్లప్పుడూ అండగా ఉండేది సీపీఐ(ఎం) మాత్రమే అని అన్నారు. దన రాజకీయలను ఎండగట్టాలని ప్రజల కోసం పనిచేసే తనను పార్లమెంటుకు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జగదీష్ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్,సిపిఎం మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి,పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా గొంతుక ఎండి.జహంగీర్‌ను గెలిపించండి

- పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపు



నవతెలంగాణ-చండూరు

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కొండాపురం, బోడంగి పర్తి, నేర్మాట గ్రామంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగు, సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్అన్నారు. అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, పడసబోయిన యాదగిరి, నారా పాక శంకర్, మారెమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వచ్చింది ..సంక్షేమ పథకాలకు మంగళం పాడింది

- కేసీఆర్ కు టచ్ లో ఉన్న వారిలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ-చండూరు

కాంగ్రెస్ వచ్చింది కల్యాణ లక్ష్మి, చేనేత కు చేయూత ఇతర అన్ని సంక్షేమ పథకాలకుమంగళం పాడిందని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం రాత్రి గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అన్ని నెరవేర్చినప్పుడే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి భూ కబ్జాలకు పాల్పడిన వ్యక్తి అని తెలిపారు. బీజేపీ 14 శాతం ఓటు బ్యాంకుకు పడిపోయిందన్నారు. రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. తాను నియోజకవర్గానికి 570 కోట్లు తెచ్చానన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి దయ్యం పడ్డట్టుగా చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అన్ని ఆపేస్తున్నాడంటూ విమర్శించారు. బిల్లులు ఇవ్వమని బెదిరిస్తూ పార్టీలోకి చేరికలు చేపిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నవారిలో రాజగోపాల్ రెడ్డి కూడా ఉన్నాడంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన్ను నమ్ముకొని బీఆర్ఎస్‌ను వీడిన వారి పరిస్థితి ఏంటో దేవుడికే తెలియాలన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు. కార్యకర్తలను కాపాడు కుంటామని అన్నారు. అభ్యర్థి క్యామ్ మల్లేష్ మాట్లాడుతూ కోమటిరెడ్డి సోదరులు కడుపు నిండితే ఒకలా లేకపోతే మరోలా మాట్లాడతారన్నారు. భూకబ్జాలకు పాల్పడిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎలాంటి మచ్చలేని తనని పోల్చుకొని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు తమ ఓటు ద్వారా గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ చేనేత పథకాలను రద్దు చేస్తూ పద్మశాలీలను అవహేళన చేస్తున్న కాంగ్రెస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎన్నికల బాధ్యుడు పుల్లెంల వెంకట్ నారాయణగౌడ్, ఎంపీపీ అవ్వారు గీత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఈడం రోజా, మండల కన్వీనర్ ఈడం కైలాసం, ఎంపీటీసీ గొరిగే సత్తయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, పున్న కిషోర్, ఎంపీటీసీ చెరుపల్లి భాస్కర్, కుండే వెంకటేష్ పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్

నవతెలంగాణ-గుండాల



పేదల పక్షపాతి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ పిలుపు ఇచ్చారు. ప్రచార కార్యక్రమం లో భాగంగా గుండాల మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రజలకు వ్యతిరేకంగా,బడా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వున్నదని అన్నారు. జహంగీర్ ప్రజా ఉద్యమాల నాయకుడని, ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సీపీఐ(ఎం) పక్షాన గత 35 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని,అలాంటి వ్యక్తిని పార్లమెంటుకు పంపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబి స్తున్నదని, రైతుల రుణమాఫీ చేయకపోగా వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు పూనుకున్నదని, విద్యుత్ సవరణ బిల్లు ద్వారా ప్రజలపై కరెంటు ఛార్జీల భారం మోపేందుకు పూనుకున్నదని అన్నారు. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తట్టుకోలేక మధ్య పెట్టేందుకు మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తెచ్చేందుకు పూనుకుంటున్నదని అన్నారు. కాబట్టి ప్రజా సమస్యల పై పోరాటాలు చెసే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండీ జహంగీర్ ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఈశ్వర్ రావు, కిషోర్ మండల కార్యదర్శి మద్దెపురం రాజు, పెద్దపడిశాల మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు ఎండీ ఖలీల్, బాలయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ రంగయ్య 13వ వర్ధంతి



నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ యోధుడు రాచకొండ రంగయ్య 13వ వర్ధంతిని నేరేడుచర్ల పట్టణకేంద్రంలో ప్రధాన కూడలిలో శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి వాడపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లిశేఖర్‌రావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన రంగయ్య వీరోచితంగా సాగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం వెట్టికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలను సమీకరించి, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో దేవులపల్లి వెంకటేశ్వరరావు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి సహచరుడిగా నల్లగొండ జిల్లాలో వందలాది గ్రామాల్లో పేద ప్రజలను బానిసత్వం నుండి విముక్తి చేయడం జరిగిందన్నారు.అనేక సంవత్సరాలు జైలుజీవితం, అజ్ఞాత జీవితం గడిపిన రంగయ్య సతీమణి గోవిందమ్మ తనతో పాటు ఉద్యమ సహచరిగా మహిళాసంఘం జిల్లా నాయకురాలిగా అనేక మహిళా ఉద్యమాలు చేశారని పేర్కొ న్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగుతూ నేటికీ మరణించి 13 ఏండ్లు పూర్తయ్యిందన్నారు.ప్రస్తుత ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ కమ్యూనిస్టుఉద్యమాలే ప్రత్యా మ్నాయంగా నిలబడతాయన్నారు.రానున్న కాలంలో ప్రజలు పెద్దఎత్తున ఈ వర్గాలకు వ్యతిరేకంగా ఉద్య మాలకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు మున్సిపల్‌చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ వారి కూతురు మొగిలిచర్ల రుద్రమ్మ, కుమారుడు రాచకొండ అజయ్, పద్మ, మనువడు మొగిలిచర్ల అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, టీడీపీ మండలఅధ్యక్షుడు వింజమూరి వెంకటయ్య, సీపీఐ(ఎం) నాయకులు నీలా రామ్మూర్తి,రావుల సత్యం, ఎడ్ల సైదులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కంబాలపల్లి ఆనంద్ కోరారు.శనివారం కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి ప్రచారంలో భాగంగా దేవరకొండ మండలం తాటికోలు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధికూలీల సంఘం నాయకులు వల్ప వెంకటయ్య, ముత్యాలు, కూలీలు పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లలోని 566 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి అయినట్లుగా జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమ యుమ్ తెలిపారు. శనివారం జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రిమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే సమక్షంలో 2264 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అదర్ పోలింగ్ ఆఫీసర్స్ మూడవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడినారు. 368 మంది పోలింగ్ సిబ్బంది రిజర్వులో ఉన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, మేన్ పవర్ మేనేజిమెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహనప్రసాద్ పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

దేవరకొండ నియోజకవర్గంలో అత్యధిక ఓటర్లు 2,62,480 మంది ఓటర్లు,328 పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-దేవరకొండ

రేపు నల్గొండ లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో అధికారులు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగే ఎన్నికల పోలింగ్ కావాల్సిన ఈవీఎంలను పంపిణీ చేసేందుకు పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో2,62,480 ఓటర్లలో 1,31,838 పురుషులు, 1,30,624 మహిళలు, థర్డ్ జెండర్18 మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా ఓటు వినియోగించుకునేందుకు 7 మండలాలలో 328 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్గొండ లోక్ సభ స్థానం పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో అత్యధికంగా 2,62,480 మంది ఓటర్లు ఉండగా, మిర్యాలగూడ నియోజకవర్గంలో అతి తక్కువగా 2,36,343 మంది ఓటర్లు ఉన్నారు.లోక్‌సభ ఎన్నికలు నిర్వహించేందుకు 1576 మంది అధికారులు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల నిర్వహణకు 34 రూట్లలో ఎన్నికల సిబ్బందిని, ఈవీఎంలను తరలించేందుకు 29 ఆర్టీసీ బస్సులు, 33 మినీబస్సులు, మరో 38 తుఫాన్ వాహనాలను ఏర్పాటు చేశారు. ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. పోలింగ్‌కేంద్రాల్లో ఓటర్లకు కావాల్సిన తాగునీరు, ఓటర్ స్లిప్పులు, విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిం చేందుకు 500 మంది పోలీస్ సిబ్బందిచే భద్రత ఏర్పాట్లు చేశామని డీఎస్పీ గిరిబాబు తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో గట్టినిఘా పెట్టామని తెలిపారు, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్లు సహకరించాలని కోరారు.

బియ్యం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని ఎర్రపాడు గ్రామానికి చెందిన లింగాల అబ్బాసాయిలు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఎంపీటీసీ గార్దుల రజిత లింగరాజు మృతుని చిత్రపటానికి పూలమాలలేసి ఘననివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరా మర్శించి 50 కేజీల బియ్యం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరుగు అంజయ్య, అనిల్, కృష్ణ, లింగన్న, శరత్, సతీష్, భిక్షం, సైదులు, వెంకన్న ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT SURYAPET
O.S. No: 54 OF 2019

Between:
M/s స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆత్మకూర్(s) బ్రాంచ్, ఆత్మకుర్(s), సూర్యాపేట జిల్లా.
.....*Plaintiff* / వాది
AND
కోటా శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు
.....*Defendant* / ప్రతివాదులు

పతివాది నెం.2
To,
సుంకరమద్ది సోమిరెడ్డి తండ్రి: రాంరెడ్డి, వయస్సు: 70సం॥ వృత్తి: వ్యవసాయం, H.No: 1-7-196/7/4, శ్రీనగర్‌కాలనీ, సూర్యాపేట .....ప్రతివాది నెం.2

పై వాది మీపై అప్పు బాపతు బాకి రూపాయలు రాబట్టుట కొరకై కోర్టులో దావా వేసినారు. మీకు పలుమార్లు సమన్లు పంపినను అందక తిరిగి వచ్చుచున్నవి. పై కేసు మీ హాజరు కొరకై **తేది:07-06-2024 నాటికి వాయిదా వేసియున్నారు.** కావున మీరు ఆ రోజు ఉదయం గం. 10:30 ని॥లకు కోర్టు వారి యెదుట మీరు గాని లేదా మీ తరపున వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియజేసు కొనగలరు. లేనిచో పై కేసు మీకు వ్యతిరేకముగా తీర్పు చేయబడును.

//కోర్టు వారి అనుమతితో//

ఇట్లు
M.ESHWAR KUMAR
B.Com.(Hon's), LL.B
Advocate & Notary
H.No: 3-1-72, MRO Office Road,
SURYAPET-508213
వాది తరపు న్యాయవాది

కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-పెద్దవూర

బీఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిం చాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు జటావత్ రవినాయక్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగ మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు భయపెట్టే ధోరణితో మాట్లాడుతున్నారని గతంలో వారు చేసిన అభివృద్ధి ఏంటి,బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.కొన్ని గ్రామపంచాయతీలలో గ్రామనా యకులను ప్రలోభ పెట్టడం భయపెట్టడం చేస్తున్నారని మీరు పెట్టే ప్రలోభాలకి, బెదిరింపులకు మా నాయకులు భయపడరన్నారు.పెద్దవూర మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించామని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత 06 గ్యారెంటీలను ఎక్కడ అమలు చేయని విషయాన్ని వివరిస్తూ వారి దొంగ హామీలను ప్రజలకు వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ సుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య, జిల్లా నాయకులు దేవసాని శ్రీనివాస్‌రెడ్డి, రమావత్ రవినాయక్, రమావత్ శ్రీకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవినాయక్, మాజీ డైరెక్టర్ పొదిల శ్రీను,పెద్దవూర బీఆర్ఎస్ యువనాయకులు సైదులుయాదవ్, శశిధర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని మేటి చందాపురం గ్రామంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో కలిసి పని చేస్తూ,వారికి చల్లని కూల్‌డ్రింక్స్ ఇచ్చుకుంటూ బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి మల్లేశ్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగంగౌడ్, ఎంపీటీసీ నగేష్, గ్రామ శాఖఅధ్యక్షులు అశోక్, గణేష్, భిక్షం, రఘు, శ్రీను,అబ్బయ్య,అక్రమ్,ఆజ్ ఈ తదితరులు పాల్గొన్నారు.

పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-రామన్నపేట

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సాఫీగా సాగాలంటే ఢిల్లీలో మనోడు ఉండాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శనివారం రామన్నపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పార్లమెంట్ ఎన్నికలలో చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో సిరిశాల సాలయ్య, బురి సతీష్, కళ్ళం జగదీష్, గోదాస్ సాయి, వానరాశి సైదులు, కళ్లెం శ్రీహరి, దామోదర్, పరమేష్, రమేష్, యాదగిరి, ఎలమంద, అయోధ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మండల కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, ఎంపిటిసి మొహమ్మద్ రేహాన్, గోదాసు పృథ్వీరాజ్, గోదాసు భాస్కర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికల పర్వం. కొనసాగుతుంది శుక్రవారం తుర్కపల్లి మండలం విరరెడ్డిపల్లి గ్రామం, మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామం, గుండాల మండలం వెల్మజాల గ్రామం నుండి బిఆరెస్ ను విడి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా విప్ ఐలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గౌరయిపల్లి గ్రామం నుండి గుజ్జుల శేఖర్ రెడ్డి,గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, గుండాల మండలం వేల్మజాల గ్రామానికి చెందిన గుండాల మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, వెల్మజాల మాజీ సర్పంచ్ దాస ప్రసాద్, రమేష్, రాజేష్, ప్రకాష్ ,పంజాల గణేష్ ,బాలయ్య ,బాలస్వామి, తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నర్సింహరెడ్డి, రమేష్, విఠల్, మోటకొండూరు మండలం ఇక్కుర్తి గ్రామం నుండి ఆనందం, యాదగిరి, మహేందర్, కరుణాకర్, ముత్యాలు తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో ఉన్నారు.

కాంగ్రెస్ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కు మార్‌రెడ్డి గెలుపుకై శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పిలుపు మేరకు 100 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాస చంద్రశేఖర్, పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటబాలయ్య, కొనుగోటి శేఖర్, విరమణ లోకేష్, ఈద రాములు, పల్లె మల్లేష్, గ్యార యాదయ్య, ఎండి అశ్వత్, షాబుద్దీన్, వెంకటయ్య, సిల్వర్ చంద్రయ్య, ఎండి నజీరుద్దీన్, తదితరులు, పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తండ్రి మృతి

నవతెలంగాణ-దేవరకొండ



బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కనిలాల్‌నాయక్ శనివారం మృతి చెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. ఆయనకు 6 మంది కుమారులు ఉండగా పెద్ద కుమారుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్. కన్నిలాల్ హైదరాబాదులో సివిల్ సప్లై ఉద్యోగ చేస్తూ రిటైర్డ్ అయ్యారు. 2019లో దేవరకొండ మండలంలోని రత్యాతండాకు ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కన్నిలాల్ మృతి బాధాకరమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. హైదరబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో కన్నిలాల్ పార్థివదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

9వ వార్డులో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు మున్సిపాలిటీ లోని 9వ వార్డులో 185 బూత్‌లో క్యామ మల్లేశం కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వార్డులో ప్రచారం భాగంగా కౌన్సిలర్ మోర్తల సునీత రమణ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ మార్థల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఆలేరు పట్టణ రైతు బంధు మెంబర్ వస్పరి రవి కుమార్, కిష్టిపాటి నరసింహ రెడ్డి, యూత్ నాయకులు మోర్తల సంతోష్ రెడ్డి, మొహమ్మద్ జమల్, సీనియర్ నాయకులు నంద ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు సూర్యాపేట నందు
Special O.P. No: 1/2024
Between:
కక్కిరేణి భారతమ్మ మరియు ఇతరులు
.....పిటీషనర్స్
మరియు
1) సమస్త ప్రజానికానికి ఎవరికైనా
2) మేనేజర్ డెవెలప్‌మెంటు బ్యాంకు ఆఫ్ సింగపూర్ లిమిటెడ్, సూర్యాపేట బ్రాంచ్. (పాత లక్ష్మివిలాస్ బ్యాంకు)
.....రెస్పాండెంట్లు

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియచేయునది ఏమనగా! పై కేసులోని పిటీషనర్స్ మొదటి వారి భర్త, మిగిలిన వారి తండ్రి గారు అయిన కక్కిరేణి మధన్‌మోహన్‌రావు తన జీవితకాలంలో (లక్ష్మివిలాస్ బ్యాంకులో) డెవలప్‌మెంట్ బ్యాంకు ఆఫ్ సింగపూర్ సూర్యాపేట బ్రాంచ్‌లో రెండు ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల ద్వారా కొంత నగదు ను దాసుకున్నాడు, తదుపరి సదరు మధన్‌మోహన్ రావు గారు తేది: 23-02-2023 న అనారోగ్యంతో మరణించినాడు తరుపరి తన వారసులు అనగా భార్య, కుమారులు అందరు కలసి సదరు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబందించిన నగదును తీసుకొనుటకు పిటీషనర్లు మాత్రమే వారసులని వీరుతప్ప మరెవ్వరు వారసులు లేరని అందకు సంబందించి వారసత్వ సర్టిఫికేటు జారీచేయమని పై కోర్టువారి యందు ధరఖాస్తు పెట్టుకున్నారు. **సదరు పిటీషన్ గౌరవనీయ కోర్టువారి యందు తేది: 13-06-2024 ఉదయం 10:30 గం॥ లకు విచారణ కొరకు వున్నది.** కావున పై కేసులో ఎవరికైన ఏలాంటి అభ్యంతరములు వున్న ఎడల పైన పేర్కొన్న తేదీన స్వయంగా కానీ వకీలు ద్వారా గాని హాజరుకాగలరు. లేనియెడల ఏలాంటి ఆక్షేపణలు లేవని కోర్టువారు తీర్మాణించెదరు. తరుపరి వచ్చు ఏలాంటి అభ్యంతరంలు పరిగణలోకి తీసుకొరు మరియు ఏలాంటి చట్టభద్దత వుండదని ఈ నోటీసు ద్వారా తెలియజేయనైనది.

//కోర్టు వారి అనుమతితో//

తేది: 11-05-2024
సూర్యాపేట

ఇట్లు
BATHINI VENKATESHWARLU B.A., BL,
DAVULA VEER PRASAD YADAV M.A.,LL.B,
ADVOCATES. SURYAPET
CELL: (9440545481, 9849049420

FORMAT C-1
(For Candidate to Publish in Newspaper, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES:
(As per the Judgment dated 25th September 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No:536 of 2011 (Public Interest Foundation & Ors., Vs Union of India & Anr.)

Name and Address of Candidate : **KARUNAKAR REDDY NALLA, S/o:Gali Reddy Aged 64 years, R/o:H.No: 2-9 , Pedda Ramancherla, Mandal- Jangaon, District, Telangana-506221**
Name of the Political party : **JAI BHARAT NATIONAL PARTY-JBNP**
Name of the Election : **General election House of People (Lok Sabha)-2024**
Name of the Constituency : **14- Bhongir Parliamentary Constituency**

I, KARUNAKAR REDDY NALLA, a candidate for the above-mentioned Election, Declare for public information that the following details about criminal cases against me which are pending adjudication.

PENDING CRIMINAL CASES:

(1)	FIR No. with name and address of Police Station concerned	(1)C.C.No:259/2022 Jangaon P.S, (2) Crime No:1448/2023, Vanasthalipuram P.S. (3) Crime No:48/2024 Vanasthalipuram P.S.	Not Applicable	Not Applicable
(3)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, eg. Section of IPC, etc.)	(1)447,427,506,r/w34 IPC (2) 324, 506 of IPC, (3) 427, 506 of IPC	Not Applicable	Not Applicable

CASES OF CONVICTION
(i) I declare that I have not been convicted for any criminal offence.
(Tick this alternative, if the candidate has not been convicted and write NOT APPLICABLE against alternative (1) below) OR
(ii) I have been convicted for the offences mentioned below:
(If the candidate has been convicted, then tick this alternative and score off alternative (i) above, and give details in the Table below)

(a)	Case No.	Not Applicable	Not Applicable	Not Applicable
(b)	Name of the Court	Not Applicable	Not Applicable	Not Applicable
(c)	Section(s) of Acts/Codes involved (give no of the Section, eg. Section of IPC, etc.)	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/-KARUNAKAR REDDY NALLA

Format C-1
DECLARATION ABOUT CRIMINAL CASES
Name and address of Candidate : LINGIDI VENKATESHWARLU, H.No.11-83, Vinayaka Nagar Colony, Kuda Kuda Road, Suryapet
Name of the Political Party : **PRAJAVANI PARTY** Name of Election : **HOP**
Name of the Constituency 14- BHONGIR LOK SABHA CONSTITUENCY LINGIDI VENKATESHWARLU : (Name of Candidate)
Candidate for above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No and dated	Status of case(s)	Sections(s) of Acts concerned and brief description of offence(s)
01	Principal Judicial First Class Magistrate Suryapet	134/01-09-2020 Charge sheet No.03 Date 30-06-2020	Examination Level	323, 448, 427, 506 R/W 34 IPC Trespassed Into the other House

In the case of election to Council of Member of Parliment mentioned the election concerned in place of name of constituency

Sd/- LINGIDI VENKATESHWARLU
Contesting Candiate, 14- BHONGIR

ఘనంగా వల్లభ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నిడమనూరు

కాంగ్రెస్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి యడవెల్లి వల్లభ్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాగర్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని తుమ్మడం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వల్లభ్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈసందర్భగా ఆయనకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి, మండల అధ్యక్షుడు అంకతిసత్యం, టీపీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివామరయ్య, నర్సింగ్ విజయకుమార్,పోతుగంటి కోటయ్య పాల్వాయి దేవదానం, సిద్దపంగు సైదులు జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు గంధం పాండు, 15వ వార్డు కౌన్సిలర్ షఫీ లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా పార్టీలో వచ్చినవారు పాతవారితో కలిసి పనిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి సమస్యలు స్థానం కల్పిస్తానని తెలిపారు.పార్టీలో చేరిన వారు గంధం రంగయ్య, సోమపంగు వెంకటయ్య, కందుకూరి శ్రీను, మాతంగి శ్రీను, పాలడుగు గోపి, బాలు, వినయ్, కార్తీక్ ఉన్నారు.కుర్రి సీతారాములు అల్లుడు గంధం పాండు కాంగ్రెస్‌లో చేరడంతో వార్డులో ఆ పార్టీ మరింత బలోపేతం కానున్నట్లు తెలిపారు.ముందుగా బీఎస్పీకి చెందిన ఎర్రసాని కృష్ణ యాదవ్, పట్టణ అధ్యక్షులు బాబా, కాంపాటి సోమయ్య, షేక్ ఆశాబి, పవన్ శ్రీకాంత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేనీ కటరత్నంబాబు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్‌రెడ్డి, ఎండి మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్, రాంబాబు, బాగ్దాద్, పిల్లుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అవ్వ కారు గుర్తుపై ఓటేసి ...నాన్నని ఆశీర్వదించు

నవతెలంగాణ-చండూరు

అవ్వ.... నాన్న బిఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్ కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించి పార్లమెంటుకి పంపాలని శనివారం చండూరు మున్సిపల్ పట్టణంలో క్యామ మల్లేష్ కూతురు హారోహి గెలిపి లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది అన్నారు. నిస్వార్థ సేవ పరుడు, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడు అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, పట్టణ అధ్యక్షులు కొత్త పార్టీ సతీష్, నగేష్, బూతరాజు వెంకన్న, కోన్యాల మల్లికార్జున్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డి భారీ మెజారిటీగా గెలవాలని పూజలు

నవతెలంగాణ-హాలియా

కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ భారీ మెజారిటీతో గెలుపొందాలని శనివారం నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జి పెరుమాళ్ల ఎల్లయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక తుమ్మడం కోట మైసమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ పరిధిలో ఉన్న మూడు లక్షలా 50 వేలపైచిలుకు ముదిరాజ్ ఓటర్లు ఏకపక్షంగా కుందూరు రఘువీర్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమంతు, యాదయ్య, సత్యనారాయణ, దుర్గారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నాయకులు అన్నెం పాపిరెడ్డి కోరారు.శనివారం మండలపరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలిపించాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ కన్నారెడ్డి,దేవాలయం చైర్మెన్ చిన్న వెంకటరెడ్డి, పాపిరెడ్డి నరసింహారెడ్డి,వెంకటరెడ్డి, రామయ్య, సైదిరెడ్డి, నాగేశ్వరావు, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్

లారీ ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో 65 నెంబర్ జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి మండలం రంగయ్య గూడెంకు చెందిన ఎర్రపు వీరబాబు (45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. వీరబాబు తన భార్య రజనిని తీసుకుని మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో ద్వారకుంట గ్రామ శివారులో కోళ్ల ఫారం వద్ద 65 నెంబర్ జాతీయ రహదారిపై వెనక నుండి అతివేగంగా లారీ ఢీకొట్టడంతో వీరబాబు తీవ్ర గాయాలవ్వగా భార్యకుస్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వీరబాబును ప్రథమ చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడు భార్య రజిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతుడు కుమారుడు సాయి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన సంఘటన మరువక ముందే కుటుంబ పెద్దను కోల్పోవడంతో రంగయ్య గూడెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న బంధువులు రోదనలు మిన్నంటాయి.

మతోన్మాద బిజెపిని ఓడించండి

నవతెలంగాణ-నకిరేకల్

పార్లమెంటు ఎన్నికలలో ఫాసిస్టు మతోన్మాద బీజేపీని ఓడించాలని, ప్రజా వ్యతిరేక బిఆర్ఎస్ ను తిరస్కరించాలని, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ అన్నారు. శనివారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మాల్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, లౌకిక శక్తులను అణిచివేస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తూ దేశద్రోహం పేరుతో ప్రజాస్వామిక వాదులపై పి డి యాక్ట్ ను అమలు చేస్తున్న, మతోన్మాద విషపు బీజాలను ప్రజల మెదలల్లో చొప్పిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. ప్రజలను మభ్యపెట్టి ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో ప్రమాదకర పరిస్థితులను నెలకొన్నాయని, ఈ విధానాలను అర్థం చేసుకొని ప్రజలు బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి రెడ్డి సత్తిరెడ్డి, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు మామిడోజు వెంకటేశ్వర్లు నాయకుడు చెరుకు సైదులు, బండారు వెంకన్న పాల్గొన్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి

- తాజా పరిస్థితులపై ప్రధాన పార్టీల ఆరా
- వలస, తటస్థ ఓట్లపై దృష్టి
- పార్టీల చేరికే లక్ష్యం
- పోలింగ్‌కు మిగిలింది కొన్ని గంటలే



నవతెలంగాణ-దేవరకొండ

పార్లమెంటు ఎన్నికలు మరికొన్ని గంటలు దగ్గర పడుతున్నప్పటికీ ఓటర్లనాడి అంతుచిక్కగా ప్రధాన రాజకీయపక్షాల అభ్యర్థులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తెలియకపోవడం, క్షేత్రస్థాయిలో పరిస్థితి అర్థం కాకపోవడంతో నల్లగొండ పార్లమెంట్ పరిధిలో దిగిన మూడు ప్రధాన పార్టీలో ఎవరు గెలుస్తారని దానిపై ఇప్పటికి ఒక స్పష్టత రావడం లేదు. ప్రస్తుత పరిస్థితులు మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ నడుస్తున్నట్లు కనిపిస్తుంది. కానీ ఈ పార్టీలో ఎవరి వైపు ఓటర్లు ముగ్గు చూపే అవకాశాలు ఉన్నాయో తెలవడం లేదు.పోలింగ్ మరికొన్ని గంటలలో జరగనుండడంతో ఓట్ల కోసం వేట ముమ్మరం చేశారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారం నిర్వహించాయి.ఒకవైపు ఓటర్ల నాడిని పసిగట్టడానికి ప్రయత్నిస్తూ, మరోవైపు ఇతర పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమై ఉంది. మేమే గెలుస్తాం, మెజార్టీ కోసం ప్రయత్నం చేస్తున్నామని ప్రధాన రాజకీయ పక్షాలు ముప్పు తిప్పలు పడుతున్నారు.

తటస్థ ,వలస ఓటర్లకు గాలం....

తటస్థ, వలస ఓటర్లకు గాలం వేసేందుకు ఎత్తులకు పైఎత్తు వేస్తున్నారు.దేవరకొండ నియోజకవర్గంలో బతుకుదెరువు కోసం ఇతర పట్టణాలకు వలసలు పోయిన కుటుంబాలను కలుస్తూ ... ఓటింగ్ రోజు స్వగ్రామాలకు వచ్చేలా వాహన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలో2,62,480 ఓటర్లలో 58 వేల ఓటర్లకు పైగా బతుకుదెరువు కోసం హైదరాబాద్ ఇతర పట్టణాలకు వలస వెళ్లారన్న అంచనా ఉంది. వీరిని ప్రసన్నం చేసుకోవడానికి అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు.

చేరికలకు మరింత పదును....

పట్టణం నుంచి పల్లె వరకు కేడర్‌ను తమ పార్టీల చేర్చుకునేలా ప్రణాళికలు చేస్తూ ఎదుటి పార్టీకి జలక్ ఇస్తున్నారు. గ్రామాల్లో ప్రచారం కన్నా ఇతర పార్టీల వారిని తమ పార్టీలో చేర్చుకునే పని పెట్టుకున్నారు. ప్రధానంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. నియోజకవర్గంలో ఏడు మండలాల్లోని ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో గెలుపు తమదేనే ధీమాలో ఉన్నారు. రానున్న గ్రామపంచాయతీ, మండల పరిషత్,జిల్లా పరిషత్, మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలోని నాయకులు అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. దీనికి తోడు రాష్ట్రంలో అధికారంలో ఉండడం వల్ల మున్మందు నామినేటెడ్ పోస్టులు భర్తీలో,కాంట్రాక్టు పనులు, ఇతర వ్యవహారాల్లో అవకాశాలు దక్కుతాయన్న ఆశతో పలువురు నేతలు, కార్యకర్తలు, కులసంఘాల నేతలు కాంగ్రెస్‌లో చేరడానికి ఆసక్తిని చూపుతున్నారు.మరికొందరు తమ అక్రమ వ్యవహారాలను చక్కబెట్టుకోవడానికి గతంలో చేసిన అక్రమాలు బయటకు రాకుండా ఉండడానికి జాగ్రత్త పడుతూ కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారని గ్రామాలలో చర్చ వినబడుతుంది.

గంపగుత్తాగా ఓట్లపై.....

ఎంపీ అభ్యర్థుల తరఫున పార్టీలోని నాయకులు గ్రామాల వారీగా పలు సామాజిక వర్గాలకు చెందిన ఓట్లను గంపగుత్తగా తమ వైపు తిప్పుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ప్రధాన వ్యక్తుల వద్దకు వెళ్లి తమ పార్టీలో చేరాలని మరికొందరు తమ పార్టీకి ఓట్లు పడేలా చూడాలని వేడుకుంటున్నారు. అంది వచ్చిన అవకాశాన్ని ఏ పార్టీ కూడా వదిలిపెట్టడం లేదు. గ్రామాలలో వలస ఓటర్లు ఎక్కడెక్కడ ఎంతమంది ఉన్నారని దానిపై ఆరా తీస్తున్నారు.వలస కుటుంబాలకు వాట్సాప్ కాల్‌లో టచ్‌లో ఉంటూ ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఓటరును ఎంపీ అభ్యర్థుల వాయిస్‌తో రికార్డు చేసిన ఫోన్‌కాల్ చేస్తూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎవరికి వారే గొప్పగా చెప్పుకుంటూ

ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలను ప్రసన్నం చేసుకునే పనిలో అధికార కాంగ్రెస్ బరిలో నిలవగా, ప్రత్యేక రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించామని బీఆర్ఎస్.... తెలంగాణలో జరిగిన ప్రతి పనిలో కేంద్రం వాటా ఉందంటూ బీజేపీ ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేశాయి.ఉద్యోగులు ,వ్యాపారస్తుల ,యువకులు, కులసంఘాల ఓట్లు కీలకంగా మారనున్నాయి. పార్టీలకు అతీతంగా ఉన్న ఓట్లను తమ వైపు తిప్పుకునేందుకు అనుకూలంగా ఉన్న వారితో సంప్రదింపులు జరుపుతూ ఓటింగ్‌శాతం పెంచుకునేలా అన్ని పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి.

'క్యామ మల్లేష్‌ను అధిక మెజార్టీతో గెలిపించండి'

- జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్



నవతెలంగాణ-నకిరేకల్

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వల్లభాపురం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న హామీ నేటికి నెరవేర్చలేదన్నారు. హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భీమనబోయిన ప్రసాద్, నాయకులు మాద లక్ష్మీనారాయణ, భీమనబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని రామకృష్ణ, అంబటి శ్రీను, ఉడుగుల బిక్షం, తీర్వారి సైదులు, మొరుసు చలమంద పాల్గొన్నారు.

చండూరు : అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీటీసీ కర్నాటి వెంకటేషం ఆరోపించారు. శనివారం గట్టుపల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రజల కోసం గొంతెత్తెది కేసీఆరే అని, తెలంగాణ హక్కులు కాపాడేది బిఆర్ఎస్ పార్టీనేనని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, ఎంపీటీసీ చెరిపల్లి భాస్కర్, పున్నా కిషోర్, కర్నాటి అబ్బయ్య,జూలూరి పురుషోత్తం, మోదుగు శంకర్ రెడ్డి, కర్నాటి వెంకటేశం, జలాలుద్దీన్,పెదగాని శ్రీను,నారాణి జగన్ , గజవెల్లి లక్ష్మయ్య,నేలంటి వెంకటేశం, పున్నా ఆనంద్, పాల్గొన్నారు.

ఓట్ల శాతం పెరిగే విధంగా చూడాలి

- కళ్యాణ్ కుమార్ దాస్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ఈనెల 13న పార్లమెంటు ఎన్నికలకు జరగనున్నపోలింగ్‌లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం ఓట్లు పోలయ్యే విధంగా చూడాలని కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి కళ్యాణ్ కుమార్ దాస్ పిలుపునిచ్చారు.ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు నిర్వహించిన క్యాండిల్ వాక్ ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఎన్ జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు వచ్చిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం మంచి శాంతియుత వాతావరణంలో ఉన్న నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంలో 61,000 మంది నూతన ఓటర్లు నమోదయ్యారని, అయితే గతంలో 61 నుండి 64 శాతం ఓటింగ్ నమోదైనట్టు తెలుస్తున్నదని ,అలాకాకుండా ఈనెల 13 న లోక సభకు జరుగనున్న పోలింగ్ లో ఓటర్లు పెద్ద ఎత్తున పాల్గొని 80 నుండి 90 శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రజాసామాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈనెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లోక సభ ఎన్నికలకు పోలింగ్ జరుగుతుందని, అందరూ వచ్చి ఓటు వేసే విధంగా చైతన్యం చేయాలని అన్నారు .జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు కొత్తగా 601,000 మంది నూతన ఓటర్లుగా నమోదయ్యారని, మన భవిష్యత్తు కోసం ,మన కోసం తప్పనిసరిగా ఓటు వేయాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్యానికి ఒక వెలుగును తీసుకువచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు వేస్తామని క్యాండిల్ వాక్ కు వచ్చిన వారందరి చేత ఎన్నికల వ్యయపరిచిలకలు, జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం క్యాండిల్స్ చేత పట్టుకొని క్యాండిల్ వాక్ ను నిర్వహించారు. జిల్లా పరిషత్ సీఈవో స్వీప్ నోడల్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ,జిల్లా సంక్షేమ అధికారి సక్కుబాయి ఇతర జిల్లా అధికారులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లు ,మహిళలు, పాల్గొన్నారు.